
ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :197 11 గురువారం, జూన్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari



## ప్రజాస్వామ్యంలో వరుస విజయాలు

# అరుదు





▶▶ ప్రజానేతగా గుర్తింపు పొందం కూడా అరుదే ▶▶ వరుస విజయాలతో గుర్తింపు పొందిన మోడీ

న్యూఢిల్లీ,జూన్10 (ప్రజా వీక్షణం)

ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల్లో విజయం సాధించడం, ప్రజానేతగా గుర్తింపు పొందడం అరుదైన విషయం. ఏ పార్టీ అయినా.. ఏ నేత సామర్థ్యానికైనా ఇదే గీటురాయి. అందుకే గెలుపు కోసం రాజకీయ పార్టీలన్నీ నానా తిప్పలు పడుతుంటాయి. రాష్ట్రాల్లో విజయం సాధించటానికే అనేక ఢక్కామొక్కీలు తినాలి. ఇక దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించడం ఆషామాషీ విషయం కానే కాదు. దేశ రాజకీయాల్లో రాణించడం, సమర్థ నాయకత్వం-సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఆషామాషీకాదు. ఒక్కసారి ఎలాగోలా గెలిచినా.. వరుసగా రెండోసారి గెలవడం అంత తేలిక కాదు.

☞మిగతా 2 లో



## భారతీరాజా భౌతిక కాయం వద్ద సిఎం విజయ్ నివాళి

- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

చెన్నై,జూన్10 (ప్రజా వీక్షణం)

దిగ్గజ చలనచిత్ర దర్శకుడు భారతీరాజాకు సిఎం విజయ్ నివాళి అర్పించారు. భారతీరాజా నివాసానికి వెళ్లిన సిఎం ఆయన భౌతికకాయం వద్ద పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమిళ చిత్ర పరిశ్రమకు చేసిన సేవలను గుర్తు చేశారు.

వివరాలు 2లో

## ప్రధాని మోడీ సరికొత్త రికార్డు

- అత్యధిక కాలం ప్రధానిగా నెహ్రూ రికార్డు బ్రేక్
- మీనాక్షి వ్యవహారం ఎన్నికల సంఘం పరిధిలోనిదన్న బండి

కరీంనగర్,జూన్10 (ప్రజా వీక్షణం)

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు.





## చారిత్రక మైలురాయిని అధిగమించిన మోడీ


- భారతీయుల ఆకాంక్షలకు ప్రతీక మోడీ
- ఎక్స్ వేదికగా రాంచంద్రారవు అభినందనలు

హైదరాబాద్,జూన్10 (ప్రజా వీక్షణం)

ఎన్నికైన ప్రధాన మంత్రిగా అత్యధిక కాలం సేవలందించిన నరేంద్ర మోదీ ఒక చరిత్రాత్మక మైలురాయి అధిగమించారని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు.ఆయన 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసం, ఆకాంక్షలకు ప్రతీక అని పేర్కొన్నారు. 4,399 రోజులు.. భారతీయ చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిన చరిత్రాత్మక రోజులని చెప్పారు. గరీబ్ కల్యాణ్ నుంచి మహిళా సాధికారత వరకు.. రైతుల గౌరవం నుంచి యువతకు అవకాశాల సృష్టి వరకు..

## ఆధునిక భారతం ఆవిష్కరించిన నెహ్రూ

- ప్రజాస్వామ్య హత్యకు మోడీ సారథ్యం
- 12 ఏళ్ల సుదీర్ఘ పాలనపై జైరామ్ రమేశ్ ఎద్దేవా



2

## ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి

- మోడీకి అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,జూన్10 (ప్రజా వీక్షణం)

ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీకి అభినందనలు తెలిపారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ మైలురాయి నిదర్శనమని కొనియాడారు.

వివరాలు 2లో



## ఫ్యూచర్ సిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న రేవంత్

- ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు అన్న రేవంత్
- ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా ఫ్యూచర్ సిటీ నిలవబోతోందని వ్యాఖ్య- ప్రపంచంలోని గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం



(ప్రజా వీక్షణం)

తెలంగాణ చరిత్రలో ఒక సరికొత్త మైలురాయి లిఖించబడబోతోంది. హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే 'భారత్ ఫ్యూచర్ సిటీ' కల సాకారమయ్యేందుకు తొలి అడుగు పడింది.

వివరాలు 2లో

## ప్రగతి ఫలాలు భారతీయులకు చేరవేసిన ఘనుడు

- ప్రధాని మోడీకి చంద్రబాబు, లోకేశ్ శుభాకాంక్షలు

అమరావతి,జూన్10 (ప్రజా వీక్షణం)

భారత ప్రధానిగా నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టి 12 ఏళ్లు పూర్తయ్యాయి. ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం కొనసాగిన అరుదైన రికార్డును సొంతం చేసుకోనున్న మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

వివరాలు 2లో



# ప్రజాస్వామ్యంలో వరుస విజయాలు అరుదు

మొదటిపేజీ తరువాయి

అలాంటిది వరుసగా మూడోసారి కూడా జయకేతనం ఎగరవేయటం అన్నది కేవలం మోడీకి మాత్రమే సాధ్యమయ్యింది. పుష్కరకాలంగా ప్రధానిగా కొనసాగిన తర్వాత కూడా.. ఇప్పటికీ దేశంలో అత్యంత ఆదరణ ఉన్న నేతగా మోడీ నిలిచారు. కొన్నాళ్ల క్రితమే అత్యధిక కాలం పదవిలో ఉన్న ప్రభుత్వాధినేతగా మోడీ రికార్డు సృష్టించారు. . ఇప్పుడు అత్యధిక కాలం పదవిలో ఉన్న ఎన్నికైన ప్రధానిగా కొత్త రికార్డును తన పేరున లిఖించుకున్నారు. కాంగ్రెసేతర ప్రధానుల రికార్డులన్నీ తన రెండో టర్మ్‌లోనే బద్దలు కొట్టిన మోడీ.. గతేడాది కాంగ్రెస్ ప్రధానుల రికార్డులు బద్దలు కొట్టే పని మొదలు పెట్టారు. మునుపటి ఏడాది ప్రధానిగా ఇందిర రికార్డు బ్రేక్ చేసిన మోడీ.. ఇప్పుడు నవ భారత నిర్మాత నెహ్రూ రికార్డును అధిగమించారు. నరేంద్ర మోదీ 2014 మే లో తొలిసారి, ఆ తర్వాత వరుస విజయాలతో నేరుగా ప్రజామోదం పొందారు. మోదీ సాధించిన ఈ ఘనతకు ఆయన నాయకత్వ పటిమ, దేశవ్యాప్తంగా ఆయనకు ఉన్న తిరుగులేని ప్రజాదరణెళి ప్రధాన కారణంగా చూడాలి. మోడీ హయాంలో దేశం దశాబ్దాల నాటి సంకీర్ణ రాజకీయాల అస్థిరత నుంచి బయటపడి పటిష్టమైన రాజకీయ సుస్థిరత వైపు అడుగులు వేసింది. ఈ సుస్థిరత వల్లే జీఎస్టీ లాంటి క్లిష్టమైన పన్ను సంస్కరణలు, డిజిటల్ ఇండియా విప్లవం, బ్యాంకింగ్ రంగ ప్రక్షాళన వంటి సంచలన నిర్ణయాలు సాధ్యమయ్యాయి. జాతీయ భద్రత విషయంలో రాజీలేని వైఖరిని ప్రదర్శిస్తూ ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి చరిత్రాత్మక నిర్ణయాలతో దేశ అంతర్గత రాజకీయ స్వరూపాన్ని మోడీ మార్చివేశారు. ఇపుడు ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నరేంద్ర మోడీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి 2014 మే 21 వరకు ఆ పదవిలో కొనసాగారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించే ముందు 13 సంవత్సరాలకు పైగా గుజరాత్ రాష్ట్రానికి నాయకత్వం వహించారు. 2014 మే 26న భారతదేశ 14వ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో లోక్‌సభలో పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా నరేంద్ర మోడీ నిలిచారు. ఆ తర్వాత, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తి చేసి, వరుసగా మూడోసారి తిరిగి ప్రధానమంత్రి అయిన తొలి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా కూడా ఆయన చరిత్ర సృష్టించారు. 2014లో ఎన్డీఏ కూటమి ద్వారా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నరేంద్రమోడీ.. 2019 ఎన్నికల్లో బీజేపీ భారీగా సీట్లు సాధించడంతో సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2024 ఎన్నికల్లో బీజేపీ మెజారిటీకి అల్లంత దూరంలో ఆగిపోయింది. దీంతో మిత్ర పక్షాల అవసరం పడింది. చంద్రబాబు, నితీష్ కుమార్ సహకారంతో కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వం ఎలా ఏర్పాటైనా.. ప్రభుత్వాధినేతగా మోడీ పేరు కాకుండా మరో ప్రత్యామ్నాయం గురించి ఎవరూ ఆలోచించకపోవడం.. ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనంగా చూడాలి. మోడీ నెహ్రూ రికార్డును అధిగమించిన ఈ తరుణంలో.. నాటి నేటి పరిస్థితుల్ని బేరీజు వేస్తే.. చాలా తేడా కనిపిస్తోంది. దేశ జనాభా దగ్గర్నుంచీ రాజకీయ చైతన్యం వరకు ఎంతో మార్పొచ్చింది. అప్పట్లో నెహ్రూ ఎదుర్కున్న సవాళ్లకు.. ఇప్పుడు మోడీ చూస్తున్న సమస్యలకు పొంతనే లేదు. అత్యంత తీవ్రమైన రాజకీయ పోటీ, ప్రాంతీయ పార్టీల ఆధిపత్యం ఉన్న తరుణంలో మోడీ సమర్థ నేతగా ఎదిగారు. గుజరాత్ సీఎంగా వరుసగా మూడుసార్లు గెలిచారు. 2014లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏను ఓడించి బీజేపీకి స్పష్టమైన మెజారిటీ తెచ్చిపెట్టారు. అభివృద్ధి మంత్రం, హిందుత్వ సాంస్కృతిక జాతీయవాదంతో మోడీ దేశ రాజకీయాలను మార్చేశారు. ప్రస్తుతం మోడీకి కూడా కొన్ని సవాళ్లున్నాయి. రాజకీయ సవాళ్లతో పాటు ప్రధానిగా.. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం తీవ్రంగా ఉంది. పశ్చిమాసియా యుద్ధంతో దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి. దేశంలో రాజకీయ పునరేకీకరణ సాధ్యం చేసిన మోడీ.. ప్రధానిగానూ.. తనకంటే ముందు పని చేసిన వారి వేసిన బాటను మరింత పటిష్ఠం చేసుకుంటూ వస్తున్నారు. ఎలాంటి పరిస్థితులైనా దేశమే ముందు అని చెబుతున్నారు. ముఖ్యంగా విదేశాంగ విధానం, దౌత్యం విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

# ఆధునిక భారతం ఆవిష్కరించిన నెహ్రూ

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూన్10 (ప్రజా వీక్షణం)**

ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఎన్నికైన ప్రధానుల్లో నిరంతరాయంగా సుదీర్ఘకాలం కొనసాగిన నేతగా మోదీ రికార్డు సృష్టించారు. దీనిపై ప్రతిపక్ష కాంగ్రెస్ స్పందిస్తూ మోదీపై విమర్శలు గుప్పించింది. ఆయన స్వయంప్రకటిత మైలురాయిని దాటారేమో కానీ, దేశానికి పెద్ద సమస్యగా పరిణమించారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. మోదీ పాలనకు కాకుండా దేశంలో ప్రజాస్వామ్య హత్యకు సారథ్యం వహిస్తున్నారని అన్నారు. 1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ఒక అద్భుతమైన మంత్రివర్గానికి అధ్యక్షత వహించి.. భారత ప్రధాని అయ్యారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అరుదైన ఆ మంత్రివర్గం పాలనలో ఐదేళ్లలోనే ఆధునిక భారతం ఆవిర్భవించిందన్నారు. 560కి పైగా రాచరిక రాష్ట్రాలను శాంతియుతంగా భారత యూనియన్‌లో విలీనం చేశారని.. భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని అన్నారు. దేశంలోని జమీందారీ వ్యవస్థ రద్దు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు, నీటిపారుదల ప్రాజెక్టులు వంటి నిర్ణయాలతో దేశం ప్రపంచ వ్యవహారాల్లో ఒక శక్తిగా ఆవిర్భవించిందన్నారు. 1947-52 మధ్య నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు దేశం నెలకొల్పిన రికార్డులను మోదీ చరిత్ర నుంచి చెరిపేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. 1952, 1957, 1962 ఎన్నికల్లో నెహ్రూ భారీ మెజారిటీతో విజయం సాధించగా.. 2024లో మోదీకి కనీస మెజారిటీ కూడా రాలేదని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. ప్రధాని కావడానికి ఎన్డీఏ నేతలకు తాయిళాలు ఇచ్చి మద్దతు కూడగట్టుకోవాల్సి వచ్చిందన్నారు. మోదీ పరిపాలనలో స్వతంత్ర ఎన్నికల సంఘం, పవిత్రమైన ఓటర్ల జాబితా వంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ముప్పులో పడ్డాయన్నారు. పేపర్ లీక్‌ల కుంభకోణాలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ఎన్నో ప్రభుత్వ ఆస్తులను కొందరు ధనవంతుల పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు ఇతర వెనకబడిన తరగతులకు కల్పించిన రిజర్వేషన్లను బలహీనపరుస్తున్నారని విమర్శించారు.

# ప్రగతి ఫలాలు భారతీయులకు చేరవేసిన ఘనుడు

మొదటిపేజీ తరువాయి

కొందరు నాయకులు దేశాన్ని పరిపాలిస్తారని, కొద్దిమంది మాత్రమే దాని గమనాన్ని మారుస్తారని చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీ 4,399 రోజుల నిరంతర పదవీ కాలంతో భారతదేశాన్ని ప్రతి స్థాయిలో పరివర్తన చేశారని కొనియాడారు. ఆయన భారతదేశానికి అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచారని, ఇది రికార్డు మాత్రమే కాదని ఆయన వ్యాఖ్యానించారు.నీటి కుళాయి నుంచి చంద్రయాన్ చంద్రుణ్ని చేరడం వరకు, పొలంలో రైతు ఆకాంక్షల నుంచి సరిహద్దులో సైనికుడి ధైర్యం వరకు ప్రతి రంగంలో దేశ విశ్వాసాన్ని, సామర్థ్యాలను బలోపేతం చేశారని చంద్రబాబు తెలిపారు. ప్రగతి ఫలాలు ప్రతి భారతీయుడికి చేరేలా చేశారని, సంక్షేమం-అభివృద్ధి మధ్య సమతుల్యతను కాపాడారని ప్రశంసించారు. అత్యంత బలహీనులకు మద్దతు అందిస్తూనే అవకాశాలను విస్తరించి, ఆర్థిక పునాదులను బలోపేతం చేసే సంస్కరణలను మోదీ మేళవించారని చెప్పారు. కరుణ, ఆశయం రెండూ కలిసి సాగగలవని ఆయన నిరూపించారని వ్యాఖ్యానించారు. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకున్నందుకు ఏపీ ప్రజల తరఫున ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. స్వర్ణాంధ్రను నిర్మించడానికి వికసిత్ భారత్ సాకారం కోసం కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. ప్రధానిగా వరుసగా మూడుసార్లు ఎన్నికై, అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మంత్రి లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'మన దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూను అధిగమించి మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితరసాధ్యం. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలో అజేయశక్తిగా, సగర్వంగా నిలిపింది. ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడం, స్వావలంబన, సాధికారత దిశగా దేశాన్ని నడిపించిన మోదీ సమర్థ నాయకత్వానికి జేజేలు' అంటూ ఎక్స్‌లో లోకేశ్ కొనియాడారు.

# భారతీరాజా భౌతిక కాయం వద్ద సిఎం విజయ్ నివాళి

మొదటిపేజీ తరువాయి

అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రకటించారు. తమిళ చలనచిత్ర పరిశ్రమకు ఆయన చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతకుముందు, తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తమ వ్యవస్థాపకుడు, దిగ్గజ దర్శకుడైన భారతీరాజా తుది వీడ్కోలుకు ప్రభుత్వ అధికారిక లాంఛనాలను కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ అభ్యర్థనకు స్పందించిన సీఎం విజయ్, ప్రభుత్వ గౌరవ వందనంతో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రభావవంతమైన, విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన మహోన్నత వ్యక్తి భారతీరాజా అని కొనియాడింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్న ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' (2004) పురస్కారంతో పాటు 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డులను మరియు మరెన్నో ప్రశంసలను ఆయన అందుకున్నారని గుర్తుచేసింది. భారతీయ సినిమాకు ఆయన అందించిన సహకారం అసమానమైనదని, ఒక దర్శకుడిగా ఎన్నో కాలాతీత క్లాసిక్ చిత్రాలను సృష్టించడమే కాకుండా, నటుడిగానూ తన అద్భుత నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని ప్రశంసించింది. 2020లో పలువురు నిర్మాతలతో కలిసి భారతీరాజా 'తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్'ను స్థాపించారని, ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఈ అసోసియేషన్ స్థిరంగా వృద్ధి చెంది ప్రస్తుతం 400 మందికి పైగా క్రియాశీల నిర్మాతలకు ప్రాతినిధ్యం వహిస్తోందని సంస్థ తెలిపింది. నిర్మాతలు, దర్శకులు, నటుల సంక్షేమం కృతజ్ఞతాపూర్వకంగా స్మరించుకుంది.

# ఫ్యూచర్ సిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న రేవంత్

మొదటిపేజీ తరువాయి

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ భవన ప్రారంభోత్సవం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు.ఈ చారిత్రాత్మక సందర్భంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. "ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు. ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా ఈ భారత్ ఫ్యూచర్ సిటీ నిలవబోతోంది" అని అత్యంత ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.ఈ అథారిటీ భవనాన్ని కేవలం 6 నెలల రికార్డు సమయంలోనే నిర్మించి పూర్తి చేయడం విశేషం. దాదాపు రూ.20 కోట్ల వ్యయంతో, 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక భవనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ఈ ఫ్యూచర్ సిటీ ఒక నిలువెత్తు ప్రతీకగా మారబోతోందని సీఎం వెల్లడించారు.ఈ ప్రాజెక్ట్‌లోని మరో విశేషం ఏంటంటే.. ఈ భవనం ప్రారంభం కాకముందే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (×+దీజ) నుండి 'నెట్ జీరో' (చీవ్ణ్ వతీశీ) భవనంగా గుర్తింపు పొందింది. అంటే పర్యావరణానికి ఎలాంటి హాని చేయకుండా, సహజ వనరుల వినియోగంతో ఈ కార్యాలయాన్ని రూపొందించారు. ప్రపంచంలోని అత్యంత గొప్ప నగరాల్లో ఒకటిగా ఈ ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని సీఎం స్పష్టం చేశారు.

# ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి

మొదటిపేజీ తరువాయి

ఆయన పాలనలో దేశం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన విస్తృతమైన సంక్షేమ కార్యక్రమాలు అట్టడుగు స్థాయి ప్రజలకు కూడా అభివృద్ధి ప్రయోజనాలు సమానంగా అందించేలా చేశాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పీఎం-జన్మన్, ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ లకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని ముర్ము వెల్లడించారు. ఆదివాసీల కోసం ఏర్పాటుచేసిన పథకాలు ఇవని తెలిపారు. మోదీ స్ఫూర్తిదాయక ప్రస్థానం భావితరాల్లో భారతదేశపు బలమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలపై ఆశను.. నూతన విశ్వాసాన్ని నింపుతుందని రాష్ట్రపతి కొనియాడారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దార్శనికతతో ప్రధాని దేశాన్ని మరింత ముందుకుతీసుకువెళ్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. ÷రిళిదీ రికార్డు..

ప్రజావీక్షణం దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

# సంపాదకీయం

## 370 రద్దుతో ..నెహ్రూ రికార్డును అధిగమించిన మోడీ !

భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే మున్నెన్నడూ చూడని ఒక అరుదైన మైలురాయి ఆవిష్కృతం అయ్యింది. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పేరిట ఏడు దశాబ్దాలుగా చెక్కుచెదరకుండా ఉన్న అత్యధిక కాలం ఎన్నికైన ప్రధాని రికార్డును ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోడీ బద్దలు కొట్టారు. ఇక ప్రధానిగా మోడీ సాధించిన విజయాలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ కూడా భారతదేశ చరిత్ర గతిని తిప్పేవని చెప్పుకోక తప్పదు. ప్రధానంగా నెహ్రూ 370 ఆర్టికల్ పెట్టి కశ్మీర్‌ను ఇండియాకు దూరం చేస్తే..అదే 370ని రద్దు చేయడం ద్వారా ప్రధాని మోడీ చారిత్రక నిర్ణయం తీసుకుని, కాశ్మీర్‌ను భారత్‌లో సంపూర్ణంగా విలీనం చేశారు. అలాగే కాశ్మీర్ ఇప్పుడు సంపూర్ణంగా విలీనం కావడంతో పాటు, అక్కడ వేర్పాటువాద, ఉగ్రవాద మూకలను క్రూకటి వేళ్లతో పెరివేశారు. మోడీ ధృఢ సంకాల్పినికి...చరిత్రాత్మక నిర్ణయానికి ఇది నిదర్శనంగా చూడాలి. పటేల్ తరహాలో దేశంలో ఐక్యత సాధించే యత్నాలను నేటికీ మోడీ కొనసాగించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2014 మే 26న ప్రమాణ స్వీకారం చేసిన మోడీ.. వరుసగా మూడు సార్లు అధికారంలోకి వచ్చి, సందిగ్ధ రాజకీయ పరిస్థితులను దాటుకుంటూ సగర్వంగా 4,399 రోజులు పూర్తి చేసుకోవడం చిన్న విషయం కాదు. తద్వారా దేశ రాజకీయాల్లో ఒకే ఒక్కడుగా కొత్త చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో భారత రాజకీయాల్లో జూన్ 10, 2026 ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుగా నిలిచిపోనుంది. ఆ రోజుతో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ చరిత్రలోనే అత్యధిక కాలం సేవలు అందించిన నేరుగా ప్రజలు ఎన్నుకున్న ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న 12 ఏళ్ల 14 రోజుల రికార్డును ప్రధాని మోడీ అధిగమించారు. అంతేగాకుండా అందరికీ దూరంగా,అంటరాని పార్టీగా ఉన్న బిజెపిని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఘనత కూడా మోడీదని చెప్పాలి. అందుకు ఆయనకు కుడిభుజంగా పనిచేస్తున్న అమిత్ షా వ్యూహాలను కూడా తక్కువ చేయలేం. ఈ ఇద్దరి జంట దేశంలో భారతీయ జనతాపార్టీ పునాదులను బలోపేతం చేసిందనడంలో సందేహం లేదు. ఇక మోడీ తీసుకున్న నిర్ణయాల్లో మరోటి అయోధ్య సమస్యకు చెక్ పెట్టడం. రావణ కాష్టంలా ఉన్న అయోధ్య సమస్యను సుప్రీం కోర్టు ముందుంచి పరిష్కరించగలగడం చారిత్రాత్మక విజయంగా చూడాలి. కోటానుకోట్ల హిందువుల గుండెల్లో ఇది చిరస్మరణీయ నిర్ణయంగా నిలిచిపోయింది. ట్రిపుల్ తల్లాక్ వంటి అనాగరిక చట్టాలను కూడా రద్దు చేయడం ద్వారా ముస్లిం మహిళలకు అండగా నిలబడ్డారు. ప్రధానంగా ఉమ్మడి పౌరస్మృతి కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తే.. భారత్‌లో విభజన రాజకీయాలకు చెక్ పడనుంది. అలాగే మహిళా బిల్లును గట్టెక్కించే ప్రయత్నంలో ఓ అడుగు పడింది. అంతేకాకుండా అంతర్జాతీయంగా యోగా దినోత్సవాన్ని జూన్ 21న నిర్వహించేలా ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం మోడీ ప్రతిభకు నిదర్శనంగా చూడాలి. అలాగే అనేక దేశాల్లో పర్యటించి భారత్ ప్రతిభను చాటడమే గాకుండా ఆయా దేశాలతో సంబంధ బాధంవ్యాలను బలోపేతం చేయడంలో అద్భుత విజయం సాధించారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రధానిగా జవహార్‌లాల్ నెహ్రూ దేశంపై తనదైన ముద్ర వేశారు. ఆయన కూడా అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. తొలి ప్రధానిగా నెహ్రూపై దేశ పునర్నిర్మాణ బాధ్యత లు పడ్డాయి. అదే స్వతంత్ర భారతాన్ని పటిష్ఠమైన పునాదులతో పదిలంగా నిర్మించడం.. అంతేకాదు పేదరికంలో మగ్గిపోతున్న, శతాబ్దాల బానిసత్వంతో ఆత్మవిశ్వాసం కోల్పోయిన జాతిని సగర్వంగా తలెత్తుకు నిలిపేలా చేయడం. ఇవి మరే ప్రధానికీ ఎప్పుడూ ఎదురుకాని కఠిన సవాళ్లు అనడంలో సందేహం లేదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్ని సమర్థంగా నిభాయించిన నెహ్రూ.. దేశంపై చెరిగిపోలేని ముద్ర వేశారు. అందుకు ఆనాటి ఉప ప్రధాని పటేల్ చేదోడువాదోడుగా నిలిచారు. సంస్థానాలను విలీనం చేసి దేశాన్ని ఐక్యంగా నిలబెట్టారు. అంతకుముందు స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన నెహ్రూ.. ఆ తర్వాత స్వతంత్ర భారత తొలి ప్రధానిగా.. అటు స్వయంత్ర సమరయోధుల ఆశయ సాధనకు, ఇటు దేశ ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ.. పాలన సాగించారనడంలో సందేహం లేదు. అయితే పదవీకాలం ప్రకారం ఇన్నాళ్లుగా చెక్కుచెదరని చారిత్రక రికార్డు నెహ్రూ పేరిట ఉండగా ప్రధాని మోడీ ఇప్పుడు దానిని అధిగమించారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో నెహ్రూ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజాప్రతినిధిగా ఎన్నికై దేశానికి ప్రధాన మంత్రిగా ప్రాతినిథ్యం వహించారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత నుంచి ఇప్పటిదాకా 15 మంది ప్రధాన మంత్రులు గా ప్రాతినిథ్యం వహించారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో బీజేపీ తరఫున నరేంద్రమోడీ సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధానమంత్రిగా అరుదైన రికార్డును కొన్నేళ్ల క్రితమే సొంతం చేసుకున్నారు. ఇప్పుడు నెహ్రూ రికార్డును అధిగమించారు. అలాగే కోట్లాది మంది భారతీయులకు ఆరాధ్యనేతగా ఎదిగారు. ఇది ఆషామాషీ విషయం కాదు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడం మామూలు విషయం కాదు. ఇది దేశ చరిత్రలోనే ఓ అరుదైన మైలురాయిగా నిలిచిపోనుంది. 2014లో ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన నరేంద్రమోడీ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు ఆయనను ప్రజలకు చేరువ చేస్తున్నాయి. 370 రద్దు, ట్రిపుల తలాక్ రద్దు, అయోధ్య, మహిళా బిల్లు వంటివన్నీ మోడీకి జననీరాజనం పట్టేలా చేసినవే. దేశంలో రాష్ట్రప్రభుత్వ అధినేతగా.. దేశాధినేతగా నరేంద్రమోడీది ఎవరికీ సాధ్యంకాని రికార్డు నెలకొల్పారు. గుజరాత్ ముఖ్యమంత్రి గా నరేంద్ర మోడీ దేశానికి రోల్ మోడల్ అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి మంత్రి పదవికి రాజీనామా చేసి దేశానికి ప్రధాన మంత్రి అయ్యారు. సమర్థ నాయకత్వం..సుస్థిర పాలనతో భారత రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించారు. 25 ఏళ్ల రాజకీయ అనుభవంతో ప్రభుత్వ పాలనలో వివిధ రికార్డుల్ని బ్రేక్ చేశారు. సరికొత్త రికార్డులను నెలకొల్పి సంచలన నిర్ణయాలకు కారకులయ్యారు. సాంకేతికం గా చూస్తే నెహ్రూ మొత్తం ప్రధానిగా ఉన్న కాలం మోడీ కంటే కచ్చితంగా ఎక్కువే. కానీ నెహ్రూ మొదటి సారి 1947లో మధ్యంతర ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు తప్ప నేరుగా ప్రజల ద్వారా ఎన్నిక కాలేదు. కానీ, 2014 మే 26న మొదటిసారి నేరుగా ప్రజా బ్యాలెట్ ద్వారా ఎన్నికై ప్రధాని పీఠం అధిరోహించిన నరేంద్ర మోడీ, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా ప్రజామోదంతోనే ఈ రికార్డు సొంతం అయ్యింది.

# 15,16 వార్డులలో మునిసిపల్ కమీషనర్ పర్యటన

- ప్రజల సమస్యలను వింటూ తక్షణమే పరిష్కార మార్గం చూపాలని అధికారులకు ఆదేశాలు

**బాపట్ల : జూన్ 10 (ప్రజా వీక్షణం)**

బాపట్ల పట్టణంలోని 15,16 వార్డుల పరిధిలోని భీమావారిపాలెం మరియు శృంగారపురం ప్రాంతాలలో బుధవారం బాపట్ల మునిసిపల్ కమీషనర్ మామిళ్లపల్లి హాసిని స్థానిక వార్డు నాయకులతో కలసి పర్యటించారు.స్థానిక ప్రజల నుండి వార్డుల్లో ఉన్న సమస్యలను వింటూ వెనువెంటనే అధికారులకు తక్షణ పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు.నూతనంగా బాపట్లకు మునిసిపల్ కమీషనర్ గా వచ్చి ఒకటి రెండు రోజులు అయినప్పటికీ ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా మంగళవారం భీమావారిపాలెం మరియు శృంగారంపురం ప్రాంతాలలో డ్రైనేజీలు పూడికతీత పనులను దగ్గరుండి పర్యవేక్షించి బుధవారం ప్రజల సమస్యలను ఎంతో శ్రద్ధగా విని వాటి పరిష్కార మార్గం వెనువెంటనే చూపాలని అధికారులను ఆదేశించినందుకు బాపట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు,మాజీ మునిసిపల్ చైర్పర్సన్ జిట్టా ప్రమీల రాణి,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గ ప్రసాద్ శాస్త్రి,16 వార్డు టీడీపీ అధ్యక్షులు పసుపులేటి శివ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి

- జిల్లా వైద్య అధికారి డాక్టర్.ఎస్.విజయమ్మ

**బాపట్ల : జూన్ 10 (ప్రజా వీక్షణం)**

యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని బాపట్ల జిల్లా వైద్య అధికారి డాక్టర్.ఎస్.విజయమ్మ అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2026 కార్యక్రమాల సందర్భంగా బాపట్ల పట్టణంలోని రధంబజారులో బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం " యోగాంధ్ర " కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,ప్రజలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్.ఎస్.విజయమ్మ మాట్లాడుతూ.....యోగ ఆరోగ్యకరమైన జీవనశైలికి ఉత్తమ మార్గమని అన్నారు.శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా యోగా అందిస్తుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ యోగను తమ నిత్య జీవితంలో భాగంగా అలవర్చుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.యోగాభ్యాసం ద్వారా ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని చెప్పారు.అన్ని వయసుల వారు యోగా సాధన చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మామిళ్లపల్లి హాసిని,యోగాంధ్ర నోడల్ అధికారి చంద్రశేఖర్,డీపీఓ ప్రభాకర్,డీసీహెచ్ పద్మావతి,డీఈఓ శ్రీనివాస్ సింగ్,ఇతర జిల్లా అధికారులు,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రజా రక్షకుడు దేవరకద్ర ఎస్ఐ నాగన్నకు ఘన సన్మానం

**దేవరకద్ర జూన్ 10 ప్రజా వీక్షణం**

ప్రజల భద్రతే పరమవధీగా భావించి, కర్తవ్య నిష్ఠతో సేవలందిస్తున్న ప్రజా రక్షకుడు ఎస్ఐ నాగన్న సార్ కి బుధవారము హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు మరెన్నో విజయాలు సాధిస్తూ, ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తూ.దేవరకద్ర ఎస్సై నాగన్న కు జన్మదిన సందర్భంగా వార్త రిపోర్టర్ యాకూబ్ శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర జర్నలిస్టు సంతోష్, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు..




# ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసగించే కేటుగాళ్లను నమ్మవద్దు

- ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ హెచ్చరిక

**ఏలూరు జూన్ 10:(ప్రజా వీక్షణం)**

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అమాయక ప్రజలను నమ్మించి, వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడే కేటుగాళ్ల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఏలూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) కె.ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. జిల్లాలో ఉద్యోగాల పేరుతో సాగుతున్న మోసాలపై ఆయన ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో కొంతమంది కేటుగాళ్లు ఉన్నతాధికారులతో దిగిన ఫోటోలను అడ్డం పెట్టుకుని మోసాలకు తెగబడుతున్నట్లు ఎస్పీ దృష్టికి వచ్చింది. ఎస్పీతో దిగిన ఫోటోలను సామాన్య ప్రజలకు చూపిస్తూ, తమకు ఉన్నతాధికారులతో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నమ్మబలుకుతున్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను ట్రాప్ చేస్తున్నారు.తమకు జిల్లా కలెక్టర్ కూడా బాగా తెలుసంటూ, కలెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో అటెండర్ పోస్టులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెబుతున్నారు.ఇలాంటి ముఠాల (బ్యాచ్‌ల) పట్ల ప్రజలు, ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులు ఎట్టి పరిస్థితుల్లోనూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం అర్హత, ప్రతిభ మరియు నోటిఫికేషన్ల ద్వారా మాత్రమే లభిస్తాయని, రిక్రూట్ మెంట్లు పూర్తి పారదర్శకంగా జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు డిమాండ్ చేస్తే వారిని నమ్మ వద్దన్నారు.అలాగే ఉద్యోగాల పేరుతో దళారీ వ్యవస్థను ప్రోత్సహించినా, అమాయకుల వద్ద డబ్బులు వసూలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయి. ఇలాంటి మోసగాళ్ల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కె.ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, ఏలూరు జిల్లా ఎస్పీ తెలిపారు.మోసగాళ్ల బారిన పడి జీవితాలను, కష్టార్జితాన్ని నాశనం చేసుకోవద్దని, తప్పుడు మార్గాల్లో



ఉద్యోగాలు వస్తాయనే భ్రమల నుంచి బయటకు రావాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నెహ్రూ రికార్డును బద్దలు కొట్టిన మోదీ.. జీనుగురాల గ్రామంలో బీజేపీ సంబరాలు..





**దేవరకద్ర జూన్ 10, ప్రజా విక్షణం**

నిరంతరాయంగ4339 రోజులుగా ప్రధానిగా పనిచేస్తున్న మోదీభారతదేశ రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయం!నిరంతరాయంగా 4338 రోజుల పాటు ప్రధానిగా సేవలందించిన నెహ్రూ రికార్డును అధిగమించి.. బుధవారంతో 4339వ రోజు ప్రధానిగా మన ప్రియతమ నాయకుడు నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్నిపురస్కరించుకుని, జీనుగురాల గ్రామంలోని కూలీలకు బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. మోదీ ప్రభుత్వ ఘనతలను ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్త ప్రవీణ్ బాదం మాట్లాడుతూ, ప్రధాని మోదీ, సాధించిన చారిత్రాత్మక విజయాలను గ్రామ ప్రజలకు వివరించారు దేశాన్ని అన్ని రంగాల్లో స్వయంసమృద్ధిగా మార్చడం.ఇతర దేశాలపై ఆధార పడటాన్ని తగ్గించి, స్వదేశీ రక్షణ పరికరాల తయారీని గణనీయంగా పెంచడం. కాశ్మీర్‌ను భారతదేశంలో పూర్తిస్థాయిలో విలీనం చేస్తూ తీసుకున్న సాహసోపేత నిర్ణయం. రూపాయి కూడా నగదు లేకుండా, చిన్న బడ్డీ కొట్టు నుండి పెద్ద షోరూమ్ వరకు ఫోన్ ద్వారా సులువుగా డిజిటల్ చెల్లింపులు చేసుకునేలా దేశాన్ని డిజిటల్ మార్గంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టడం.ఇంధన పొదుపుపై అవగాహన ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నడుస్తున్న యుద్ధ



సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా, ఇంధన (పెట్రోల్/డీజిల్) వాడకాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకతను కూడా వివరించాము. అత్యవసరమైతే తప్ప బైక్‌లు, కార్లు వంటి వాహనాలను వాడవద్దని.. గ్రామంలో ఎక్కడికి వెళ్లాలన్నా సాధ్యమైనంతవరకు నడకను అలవాటు చేసుకోవాలని కోరడం జరిగింది.ప్రత్యేక సత్కారం ఒక గౌరవప్రదమైన సంజ్ఞగా, నిత్య భజనపరుడు హరిజన్ రామచంద్రి గారికి, క్రమం తప్పకుండా ఉపాధి హామీ పనులకు వెళ్లే గొల్ల బందేప్ప గారికి రూ. 516 చొప్పున నగదు బహుమతిని అందించి, వారిని ఘనంగా గౌరవించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు ప్రవీణ్ బాదం రవి ఉప్పరి, విజయ్ జంగు మరియు నందు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పోలీస్ సిబ్బంది

**దేవరకద్ర జూన్ 10, ప్రజా విక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ ఎస్సై బి నాగన్న జన్మదిన సందర్భంగా బుధవారం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై నాగన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎస్సైని శాలువాతో సన్మానం చేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా దేవరకద్ర మండల జర్నలిస్టులు శ్రీనివాసులు, ప్రాణేష్, రమేష్, ఎస్ఐ నాగన్నకు శాలువాలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, రాజశేఖర్, శివకుమార్, లక్ష్మణ్, శ్రీనివాసులు, రాజు, గోపి, తదితరులు పాల్గొన్నారు.






# గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి

- కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి

**దేవరకద్ర జున్ 10 ప్రజా వీక్షణం**

గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కూడా తమకు సహా య సహకారాలు అందించాలని పదో వార్డ్ కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి అన్నారు. బుధవారము దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజా పాలన..ప్రగతి ప్రణాళికలో భాగంగా 10 వ వార్డు కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి ఆధ్వర్యంలో బలుసుపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఇందిరమ్మ ఇల్లు, ఆసరా పింఛన్లు, రైతు భరోసా మరియు ఊరిలో ఉన్న డ్రైనేజీ సమస్యల గురించి వచ్చిన అధికారులకు తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ నరేష్ బాబు, ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్ , కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి , అంగన్వాడి సిబ్బంది, అన్ని డిపార్ట్మెంట్ అధికారులు మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.






ప్రజావీక్షణం
దినపత్రిక

# బ్యాంక్ ఆఫ్ బరోడా గోల్డ్ లోన్ స్కామ్

## బాధితుల పక్షాన జనసేన  రంగంలోకి పోల్నాటి బాబ్జీ







జంగారెడ్డిగూడెం, జూన్ 10:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలో బంగారు విక్రయాలు, గోల్డ్ లోన్ వ్యవహారంలో జరిగిన భారీ అవకతవకలపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. బాధిత ప్రజలకు అండగా నిలిచి, న్యాయం జరిగే వరకు పోరాడుతామని జనసేన సీనియర్ నాయకులు, జడ్పిటిసి పోల్నాటి బాబ్జీ స్పష్టం చేశారు. బుధవారం ఆయన బాధితులను కలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నమ్మి దాచుకున్న బంగారం విషయంలో ఖాతాదారులను ముంచేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. బ్యాంక్ అధికారుల తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుంభకోణంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపించాలని పోల్నాటి బాబ్జీ డిమాండ్ చేశారు. బాధ్యులైన ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసంగం లేదని, అధికారుల పాత్రపై నిగ్గు తేల్చాలని హెచ్చరించారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు తమ అవసరాల కోసం బ్యాంకులో బంగారం దాచుకుంటే, ఇలాంటి అవకతవకలకు పాల్పడటం దారుణం. బాధితులందరికీ పూర్తి న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ తరఫున అండగా ఉంటాం. ఎవరూ అధైర్యపడొద్దని పోల్నాటి బాబ్జీ, జనసేన నాయకులు (జడ్పిటిసి) తెలిపారు. ఈ వ్యవహారంలో బాధితులకు న్యాయం చేయకపోతే జనసేన శైలిలో ఉద్యమిస్తామని, బ్యాంకును, ఉన్నతాధికారులను నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

## మండల విద్యాధికారి పి బలరాం

దేవరకద్ర జూన్ 10 ప్రజా వీక్షణం

దేవరకద్ర మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారము మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి పి బలరాం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులను పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజన సౌకర్యమును కల్పిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల లోనే చేర్పించాలని మండల విద్యాధికారి కోరారు. ప్రధానోపాధ్యాయులు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయాలని సూచించారు. మరియు బడిబయటి పిల్లలను బడిలో చేర్పించే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాణి, కంప్యూటర్ ఆపరేటర్ చంద్రశేఖర్ సిఆర్పిలు రాధిక శారద మరియు లక్ష్మమ్మ పాల్గొన్నారు.






# వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం మున్సిపాలిటీ పనిచేస్తుంది

దేవరకద్ర జూన్ 10 ప్రజా వీక్షణం

వార్డుల అభివృద్ధి కోసం మున్సిపాలిటీ అన్ని విధాల కృషి చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు, బుధవారం యుపిఎస్ పాఠశాలలో నిర్వహించిన దేవరకద్ర మునిసిపాలిటీ పరిధిలోని 3, 11, 12 వార్డులకు సంబంధించిన వార్డు సభలను  నిర్వహించారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని, వార్డుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ సభలు జరిగాయి. అని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, హాజరయ్యారు. అలాగే 11వ వార్డు కౌన్సిలర్ వద్దే రాధా కొండల్, ఈ సభలో పాల్గొని, తమ వార్డు పరిధిలోని అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సభలో చైర్‌పర్సన్ మరియు కమిషనర్  మాట్లాడుతూ.. వార్డుల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా మున్సిపాలిటీ పనిచేస్తోందని, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వార్డు సభల ద్వారా ప్రజలకు, పాలకమండలికి మధ్య సమన్వయం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డుల పరిధిలోని కాలనీల ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ప్రజలు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి..

దేవరకద్ర జూన్ 10 ప్రజా విక్షణం

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి,చెప్పారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని బసవయ్య పల్లి, గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలో వార్డులను  గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పట్టణంలోని ప్రతి వార్డులో మురికి కాలువలు శుభ్రంగా ఉందే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. తాగునీరు కలుషితం కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమిష్టిగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా గ్రామసభలు నిర్వహించి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. సంస్థల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ శివకుమార్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.





# మీనాక్షీ నటరాజన్  నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

## - టి పి సి సి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఒబిసి ఉపాధ్యక్షులు రాజమూ రి శ్రీనివాసులు..

దేవరకద్ర, జూన్ 10 ప్రజా విక్షణం




మధ్య ప్రదేశ్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్ ను తిరస్కరించడం ఇది ప్రజాస్వామ్యానికి ఒక గొడ్డలి పెట్టు లాంటిదని టి పిసిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు రాజమూ రి శ్రీనివాసులు అన్నారు. ఆయన బుధవారము విలేకరులతో మాట్లాడుతూ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వెనుక భారతీయ జనతా పార్టీ కుట్ర ఉందని ఆయన అన్నారు. ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వారిపై క్రిమినల్ కేసులు నమోదు కాలేదని, రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులను వేధించడం బిజెపికి  అలవాటుగా మారిందని రాబోయే రోజుల్లో  బిజెపికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

# ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారించాలి

## - ఆర్డీఓ హరికుమార్

బాపట్ల : జూన్ 10 (ప్రజా వీక్షణం)

ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు,ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కారించాలని బాపట్ల ఆర్డీఓ ఏ.హరికుమార్ అధికారులను ఆదేశించారు. బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రెవెన్యూ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ హరికుమార్ మాట్లాడుతూ.....రెవెన్యూ సంబంధిత సేవల్లో జాప్యం జరగకూడదని, పారదర్శకంగా,జబాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. భూ సమస్యలు, మ్యుటేషన్,పట్టాదారు పాస్ పుస్తకాలు,రెవెన్యూ రికార్డుల అప్గ్రేడ్ వంటి అంశాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారించాలన్నారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను ఓపికగా వినాలని, పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు తెలియజేశారు. బాపట్ల తహసీల్దార్ ఎస్ కె సలీమా మాట్లాడుతూ...ఆర్డీఓ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి వేగం పెంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో బాపట్ల తహసీల్దార్ ఎస్ కె సలీమా,వీఆర్ఓలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# నర్సరీ కేంద్రాన్ని పరిశీలించిన జెడ్పి సీఈవో





దేవరకద్ర జూన్ 10 ప్రజా విక్షణం

మండల పరిధిలోని బసవయ్య పల్లి గ్రామంలో బుధవారము నర్సరీ మొక్కల కేంద్రాన్ని జిల్లా జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి పరిశీలించారు. మొక్కలను కాపాడవలసిన బాధ్యత అక్కడ పనిచేస్తున్న నర్సరీ వారిదేనని  ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు ఎంతో అవసరం అవుతాయని ఆయన అన్నారు. ఆయన వెంబడి ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ శివకుమార్, విక్రం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# జనసేన నాయకులతో కలిసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 10 (ప్రజా వీక్షణం)**

కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, జనసేన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా టీటీడీ ఆలయ అధికారులు ఎమ్మెల్యేకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. టిటిడి అధికారులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## జంగారెడ్డిగూడెంలో ఘనంగా అన్న సమారాధన : 1600 మందికి పైగా ప్రసాద వితరణ

**జంగారెడ్డిగూడెం, జూన్ 10:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలోని హైస్కూల్ వద్ద వేంచేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ వరసిద్ధి వినాయక నిస్వార్థ స్వచ్ఛంద సేవా అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 1600 మంది స్వామివారి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ కమిటీ సభ్యులు స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ రోజు జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందించి సహకరించారు. కార్యక్రమానికి కావలసిన కూరగాయలన్నింటినీ ఒక అజ్ఞాత భక్తుడు సమకూర్చగా... అన్నదానానికి అవసరమైన బియ్యాన్ని (రైస్) పలువురు ప్రముఖ దాతలు విరాళంగా ఇచ్చారు. బయనేరు వద్ద వేంచేసిన నవగ్రహ దేవదేవతల పేరున ఆలయ చైర్మన్ పాకనాటి శ్రీనివాస్ దంపతులు, రాఘవ రాజు హేమంత్ వెంకట శ్రీ హర్ష, ఎం. సత్య రాంబాబు, కర్పూరం సాయి దంపతులు, తడికమళ్ళ శ్రీనివాస్ దంపతులు, విజయ్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులతో పాటు మరికొంతమంది దాతల ఉదార స్వభావంతో ఈ అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయిందని నిర్వాహకులు తెలిపారు. స్వామివారి సన్నిధిలో జరిగిన ఈ నిస్వార్థ సేవా కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు భక్తులు, స్వచ్ఛంద సేవకులు భాగస్వాములయ్యారు. కానూరి గంగాధరరావు, శ్రీధరాల శ్రీనివాస్ వెంకట గంగాధర్, కోటగిరి లక్ష్మీ ప్రసన్న, దుగ్గిరాల సుబ్బలక్ష్మి, జ్యోతి గారలతో పాటు మరికొంతమంది నిస్వార్థ స్వచ్ఛంద సేవకులు అందరూ కలిసికట్టుగా శ్రమించి, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సేవలందించి ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.



# హిందూపుర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

**కంచికచర్ల జూన్ 10- (ప్రజా వీక్షణం)**

కంచికచర్ల మార్కెట్ యార్డులో తంగిరాల సౌమ్య కేక్ కట్. టీడీపీ నేతలతో సంబరాలు హిందూపుర్ శాసనసభ్యులు, నటులు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కంచికచర్ల మార్కెట్ యార్డులో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే సౌమ్య ఈ వేడుకల్లో పాల్గొని టీడీపీ నేతలతో కలిసి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం అక్కడి వేదికపై సంబరాల్లో పాల్గొని, బాలకృష్ణ గారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు మార్కెట్ యార్డు వ్యాపారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలకృష్ణ అభిమానాన్ని ప్రదర్శించారు వేడుకలు ఉత్సాహవంతంగా జరిగాయి. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "నందమూరి బాలకృష్ణ సినిమా పరిశ్రమలో మాత్రమే కాకుండా రాజకీయాల్లో కూడా ప్రజల సేవకుడిగా నిలుస్తున్నారు. వారి పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమం టీడీపీ కార్యకర్తల మధ్య ఐక్యతను మరింత బలపరిచింది.



# నందిగామలో స్కూల్ బస్సు డ్రైవర్లకు భద్రతా అవగాహన సదస్సు

## - రిపేర్ ఉన్న బస్సులు రోడ్డుపై తిప్పితే కఠిన చర్యలు డీసీపీ లక్ష్మీనారాయణ హెచ్చరిక

## - స్కూల్ పిల్లల భద్రతే ప్రధాన లక్ష్యం

**నందిగామ, జూన్ 10 (ప్రజావీక్షణం):**

స్కూల్ పిల్లల సురక్షిత ప్రయాణమే అత్యంత ప్రధాన లక్ష్యమని నందిగామ డీసీపీ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, బుధవారం ఉదయం నందిగామ జెడ్పీహెచ్ హైస్కూల్‌లో స్కూల్ బస్సులు, కాలేజీ బస్సుల డ్రైవర్లకు స్కూల్ బస్సుల భద్రత పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు డ్రైవర్లు, విద్యాసంస్థల యాజమాన్యాలు సంపూర్ణంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫిట్‌నెస్ లేని, రిపేర్లు ఉన్న బస్సులను రోడ్డుపైకి తెస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యాసంస్థలు ప్రారంభమవడానికి ముందే బస్సుల కండిషన్‌ను తనిఖీ చేయించుకోవాలని సూచించారు. డ్రైవర్ల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక నిఘా: ఆర్‌టీఏ అధికారులు నందిగామ, జగ్గయ్యపేట ఆర్‌టీఏ అధికారులు రాజు, దివ్య మాట్లాడుతూ.. ప్రతి స్కూల్ బస్సు డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన డ్రైవర్లకు శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితులను పరిశీలించిన తర్వాతే డ్రైవింగ్ అనుమతి ఇస్తామని, అనారోగ్యంతో ఉన్నవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. అలాగే డ్రైవర్లు పాటించాల్సిన ముఖ్య నియమాలు (టౌన్ సీఐ పి. శ్రీను



సూచనలు): డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడటం, మెసేజ్‌లు చేయడం వంటివి ప్రాణాంతకంగా మారుతాయి. రోడ్లపై, ప్రధాన కూడళ్ల వద్ద తోటి వాహనాలతో పోటీ పడుతూ ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. స్కూల్ బస్సు డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలి. విద్యార్థులతో మర్యాదగా ప్రవర్తించాలి. డ్రైవర్ల నడవడిక పిల్లలపై ప్రభావం చూపుతుంది. విద్యార్థులను ఇళ్ల వద్ద దింపే సమయంలో బస్సు ఆయాలు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, టౌన్ ఎస్ఐ మహతి, ఫైర్ స్టేషన్ అధికారులు, పోలీస్ సిబ్బందితో పాటు నందిగామ పరిసర ప్రాంతాల స్కూల్, కాలేజీ బస్సుల డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

# పిల్లలకు ఆస్తిపాస్తులతో పాటు మంచి ప్రకృతిని కూడా అందిద్దాం

**నందిగామ, జూన్ 10 (ప్రజావీక్షణం న్యూస్):**

నందిగామ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రయాణికుల సౌకర్యార్థం, వారికి నీడను ఇచ్చే సీమ బాదం, ఎర్ర తురాయి, పచ్చ తురాయి మొక్కలను బస్టాండ్ ప్రాంగణంలో నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో ఎండ తీవ్రత పెరిగినప్పుడు ప్రతి ఒక్కరూ ఎయిర్ కండిషనర్ (ఏసీ) కొనాలనే ఆలోచన చేస్తున్నారే తప్ప, ఒక మొక్క నాటాలనే స్పృహ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం భౌతిక వసతులపైనే కాకుండా పర్యావరణంపై కూడా దృష్టి పెట్టాలని ఆయన కోరారు. మన ఇళ్లలో జరిగే ప్రతి శుభకార్యానికి మొక్కలను బహుమతిగా ఇచ్చే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలి. మన పిల్లలకు కేవలం ఆస్తిపాస్తులు మాత్రమే కాదు, వారు ఆరోగ్యంగా బ్రతకడానికి, ఆ ఆస్తులను అనుభవించడానికి అనువైన మంచి ప్రకృతిని కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని రామిరెడ్డి శ్రీధర్, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.ఎస్. రావు మాట్లాడుతూ, రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు అనుగుణంగా చెట్లను పెద్ద ఎత్తున పెంచాలని, అప్పుడే పర్యావరణ సమతుల్యతను కాపాడుకోగలమని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ వంటి ప్రజా రవాణా కేంద్రాల్లో ఇలాంటి హరిత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

**హాజరైన ప్రముఖులు:**

ఈ హరిత కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి తొర్లికొండ సీతారామయ్య, కొమ్మిదేవి వరప్రసాద్, ఆర్టీసీ కండక్టర్ ఎల్. రామకృష్ణతో పాటు పలువురు పర్యావరణ ప్రేమికులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాల పరిరక్షణకు ముందడుగు





**నందిగామ జూన్ -10 (ప్రజా వీక్షణం)**

నందిగామలో ఇంకుడు గుంతల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలందరూ నీటి సంరక్షణకు భాగస్వాములు కావాలని పిలుపు నందిగామ పట్టణంలోని భాను ప్రసాద్ హోమియో క్లినిక్ రోడ్డులో ఉన్న విష్ణుప్రియ అపార్ట్మెంట్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఇంకుడు గుంతల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను ప్రారంభించిన ఎమ్మెల్యే సౌమ్య భూగర్భ జలాల సంరక్షణలో ఇంకుడు గుంతలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించే విధంగా ప్రతి ఇంటి వద్ద, అపార్ట్మెంట్లలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆమె సూచించారు. అనంతరం అపార్ట్మెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతల అవగాహన వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే సౌమ్య స్వయంగా ఆవిష్కరించారు. నీటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు తాగునీటి వనరులను కాపాడేందుకు అందరూ చైతన్యంతో ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, అపార్ట్మెంట్ వాసులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బయ్యనగూడెంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**పోలవరం, జూన్ 10 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం ఎస్సీ పేటలో ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పటి వెంకట్రావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీకార్యక్రమంలో భాగంగా మొదటగా నందమూరి బాలకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉప్పటి వెంకట్రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అక్కడికి విచ్చేసిన చిన్నపిల్లలకు, పెద్దలకు, అభిమానులకు పంపిణీ చేశారు. బాలకృష్ణ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ, రాజకీయ, సినీ రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలని అభిమానులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. హోరెత్తిన నినాదాలువేడుకల సందర్భంగా అభిమానులు చేసిన నినాదాలతో ఎస్సీ పేట పరిసర ప్రాంతాలు మారుమోగాయి. ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్లిపూడి వినోద్, కొల్లి బుచ్చిబాబు, నాగరాజు, ఉప్పాటి ప్రసాద్, పండు, అబ్బులు, ఒరిగేటి బుజ్జిబాబులతో పాటు పెద్ద సంఖ్యలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చూడాలి





తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లికార్జునరావు (బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 10 (ప్రజా వీక్షణం)ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్.ఐ. ఆర్), పారదర్శకంగా జరగాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలని పార్టీ శ్రేణులకు తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చవర్మన్ వలవల మల్లిఖార్జునరావు సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, తెదేపా గూడెం మండల అధ్యక్షులు పరిమి రవి కుమార్, ప్రధాన కార్యదర్శి మద్దుకూరి ధనరాజ్ పర్యవేక్షణలో గూడెం మండల కమిటీ సమావేశం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్.ఐ. ఆర్) ప్రక్రియపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ ప్రతి నెల మొదటి బుధవారం గ్రామస్థాయిలోనూ, రెండో బుధవారం మండల స్థాయిలోను, మూడో బుధవారం నియోజకవర్గ స్థాయిలోను, నాలుగో బుధవారం జిల్లా స్థాయి మీటింగ్ లను తప్పనిసరిగా నిర్వహించాలని పార్టీ ఆదేశించిందని తెలిపారు. 22 సంవత్సరాలుగా నియోజవర్గంలో తెదేపా ఎమ్మెల్యే లేకపోయినా పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమం తలపెట్టిన ఆయా కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని, తెదేపాకు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉండటం వల్లనే ఇది సాధ్యమవుతుందన్నారు. శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పార్టీ ఇచ్చిన ఆదేశాలను తాను తూచా తప్పకుండా పాటిస్తున్నానని తెలిపారు. గతంలో పెత్తనం చేసిన వైసిపి నాయకులే ప్రస్తుతం గ్రామాల్లో మళ్ళీ పెత్తనం చేస్తుండటంతో కార్యకర్తల్లో కొంత ఇబ్బంది ఉందని, తాను ఈ విషయాన్ని ఇన్ జిల్లా ఇన్చార్జ్, జోనల్ ఇన్చార్జి మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వారు దాదాపు 10 మంది వరకు ఉన్నారని, వారికి రూ 5 లక్షలు ఇవ్వలేకపోయామని, ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



ఈ కార్యక్రమంలో పరిమి వీరభద్ర రావు, శనగన శ్రీనివాస్ గౌడ్, కవులూరి పరిమళ, మిద్దె కనకారావు, బెజవాడ నాని, గణపతి, గుల్లపల్లి కొండరాజు, రఘు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పశువుల దొంగతనాల ముఠా అరెస్ట్

## - 7 గురు నిందితుల అదుపులోకి

## - గేదెలు, వాహనాలు స్వాధీనం!

ముదినేపల్లి, జూన్ 10:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా ముదినేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొంతకాలంగా ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న పశువుల దొంగతనాల కేసులను ఏలూరు జిల్లా పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారులైన ఆరుగురు నిందితులతో పాటు, దొంగిలించిన పశువులను కొనుగోలు చేసిన ఒక రిసీవర్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

**సాంకేతిక ఆధారాలతోనే వేట..**

ఇటీవలి కాలంలో పశువుల దొంగతనాలు పెరిగిపోవడంతో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. సాంకేతిక ఆధారాలు, స్థానిక నిఘా వర్గాల నుంచి అందిన పక్కా సమాచారంతో పోలీసులు నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు.

**నిందితుల వద్ద నుండి క్రింది వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు:**

పశువులు: 5 గేదెలు, 1 దున్నపోతు వాహనాలు: నేరానికి ఉపయోగించిన 2 టాటా ఏస్ వ్యాన్లు, 1 యాక్టివా మోటార్ సైకిల్ సవాలుగా మారిన ఈ పశువుల దొంగతనాల ముఠాను పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్ము ప్రతాప్ శివ కిశోర్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, రైతుల ఆస్తుల రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.







# బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పేద మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ !

## - కొయ్యలగూడెంలో ఘనంగా బర్త్‌డే సెలబ్రేషన్స్

## - ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి







కొయ్యలగూడెం జూన్ 10(ప్రజా వీక్షణం)

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండలంలో అత్యంత వైభవంగా జరిగాయి. బాలకృష్ణ అభిమానుల సంఘం అధ్యక్షులు సంకు కృష్ణ, రాచూరి మదన్, పైడిమల్ల రమేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, జేష్ట రామకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వేడుకల్లో భాగంగా ముందుగా స్థానిక వినాయక ఆలయాన్ని సందర్శించిన అతిథులు, నిర్వాహకులు.. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. సినీ రంగంలోనే కాకుండా, రాజకీయ, ప్రజాసేవా రంగాలలో నందమూరి బాలకృష్ణ చేస్తున్న సేవలను కొనియాడారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగానే 'పి-4' కార్యక్రమంలో భాగంగా పేద మహిళలకు స్వయం ఉపాధి చేకూరేలా కొవ్వాసు జగదీశ్వరి చేతుల మీదుగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో మండలంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఫాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణ, మదన్, ఉప్పుటి వెంకట్రావు, మేఘలాదేవి, రమేష్, చిన్నబాబు, దుర్గ దేవి, రమాదేవి, రమేష్‌తో పాటు స్థానిక ప్రజలు, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గంలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం: పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి

టి. నర్సాపురం: జూన్ 10(ప్రజా వీక్షణం)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మరియు టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ మరియు విద్యాశాఖామంత్రులు నారా లోకేష్ ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గం పరిధిలోని టి. నర్సాపురం మండలంలో కీలక సమావేశం నిర్వహించారు. అలాగే మండల ప్రధాన కేంద్రమైన ఏలూరు జిల్లా టి. నర్సాపురంలోని స్థానిక విజయలక్ష్మి థియేటర్ వద్ద శిక్షణా కార్యక్రమంతో పాటు, మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయనతో పాటు కూటమి నాయకులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశం అనంతరం కొండపల్లి రవి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలు మరియు ఈ సమావేశం యొక్క ముఖ్య వివరాలను కార్యకర్తలకు, మీడియాకు వివరించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





# నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలు

## -: కామవరపుకోటలో ఘనంగా నిర్వహించిన అభిమానులు, టీడీపీ శ్రేణులు





కామవరపుకోట, జూన్ 10:(ప్రజా వీక్షణం)

తెలుగు చలనచిత్ర రంగానికి, రాజకీయ, సేవా రంగాలకు తనదైన శైలిలో గుర్తింపు తెచ్చిన పద్మభూషణ్, హిందూపురం శాసనసభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణ గారి 66వ పుట్టినరోజు వేడుకలు చింతలపూడి నియోజకవర్గం, కామవరపుకోటలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కామవరపుకోటలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో నందమూరి బాలకృష్ణ అభిమానులు, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుంటూ అభిమానులు తమ ఆనందాన్ని చాటుకున్నారు. 'జై బాలయ్య', 'జై టీడీపీ' అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ... అయిదు దశాబ్దాలకు పైగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయకుడిగా రాణిస్తూ, అటు హిందూపురం నియోజకవర్గ శాసన సభ్యుడిగా ప్రజా సేవలో దూసుకుపోతున్న బాలకృష్ణ గారి సేవలను కొనియాడారు. కేవలం సినిమా, రాజకీయాలకే పరిమితం కాకుండా, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా ఎంతో మంది పేదలకు వైద్య సహాయం అందిస్తూ సేవా రంగంలో ఆయన వేసిన ముద్ర అమోఘమని ప్రశంసించారు. నందమూరి బాలకృష్ణ గారికి భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ శ్రేణులు మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# భానుడి భగభగలు.. సాయంత్రానికి వాన జల్లులు!

- జీలుగుమిల్లిలో ఒక్కసారిగా మారిన వాతావరణం..

ఉక్కపోత నుండి ప్రజలకు ఉపశమనం

**జీలుగుమిల్లి, జూన్ 10 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా మండల కేంద్రమైన జీలుగుమిల్లితో పాటు దాని పరిసర గ్రామాల్లో బుధవారం వాతావరణం ఒక్కసారిగా విచిత్రమైన మలుపు తిరిగింది. ఉదయం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించడంతో, పగలంతా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు. భానుడి భగభగలకు భయపడి జనం ఇళ్లకే పరిమితమవ్వడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి, జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులుఅయితే, సాయంత్రం 6 గంటల సమయానికి ప్రకృతి ఒక్కసారిగా శాంతించింది. ఆకాశం దట్టమైన మేఘాలతో ముసురుకుని, ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచాయి. పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. పగటిపూట ఎండ వేడిమితో, తీవ్ర ఉక్కపోతతో సతమతమైన ప్రజలకు సాయంత్రం వీచిన చల్లటి గాలులు, పడిన వర్షపు జల్లులు పెద్ద ఉపశమనాన్ని ఇచ్చాయి. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో వాతావరణం పూర్తిగా ఆహ్లాదకరంగా మారింది. నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల రాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. పగటిపూట ఎండలు దంచికొట్టినా.. సాయంత్రానికి వాతావరణం చల్లబడి వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వారు పేర్కొన్నారు.

# యోగాతో ఆరోగ్యకర జీవన విధానం

- తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 10 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం మండలంలోని జగన్నాధపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన విష్ణు యోగ చారిటబుల్ ట్రస్ట్ ను తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానానికి యోగ ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన కార్యక్రమాల్లో యోగాను భాగం చేసుకోవాలని వివరించారు. ముందుగా కొద్దిసేపు యోగా చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలోపరిమి రవికుమార్, తానంకి శ్రీనివాస్, గూడవల్లి శ్రీనివాస్, ముత్యాల పాపారావు, పరిమి కృష్ణ, బొల్లిన రామకృష్ణ, కొయ్యి సురేష్, వెలుగట్ల రాము, ముప్పిడి రమేష్, మొగలపు రాజు, మళ్ళీపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.







# చిత్రపరిశ్రమ గొప్ప దర్శకుడిని కోల్పోయింది

నటి ఖుష్బూ సుందర్ భావోద్వేగ పోస్ట్

**చెన్నై,జూన్10 (ప్రజా వీక్షణం)**

లెజెండరీ దర్శకుడు భారతీరాజా మరణ వార్తతో దక్షిణాది సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. భారతీరాజాతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ సందేశాలు పంచుకుంటున్నారు. ఈ క్రమంలో సీనియర్ నటి కుష్బూ చేసిన సోషల్ మీడియా పోస్ట్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. భారతీరాజా మరణం తనను తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురి చేసిందని ఆమె పేర్కొన్నారు. తమిళ సినీ పరిశ్రమ ఒక గొప్ప దర్శకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన పోస్ట్లో కుష్బూ మాట్లాడుతూ.. మనందరికీ ఎంతో ఇష్టమైన దర్శకుడు భారతీరాజా ఇక లేరనే వార్త నమ్మలేకపోతున్నాను. ఆయన మరణం తమిళ సినీ పరిశ్రమకు తీరని లోటు. ఆయన రూపొందించిన సినిమాలు ఒక ప్రమాణంగా నిలిచాయి. భవిష్యత్తులో వచ్చే తరాల దర్శకులకు, సినిమా ప్రేమికులకు ఆయన చిత్రాలు ఒక మార్గదర్శకంగా నిలుస్తాయి' అని పేర్కొన్నారు. భారతీరాజాతో తనకు ఉన్న ఓ మధుర జ్ఞాపకాన్ని కూడా కుష్బూ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నన్ను రెండు జడలతో చూపిస్తూ ఒక అందమైన సినిమా చేయాలని ఆయన ఎప్పుడూ చెప్పేవారు. ఆ ప్రాజెక్ట్ గురించి చాలాసార్లు మాట్లాడేవారు. కానీ ఇప్పుడు ఆ కల ఇక ఎప్పటికీ నెరవేరని కలగానే మిగిలిపోయింది అంటూ భావోద్వేగానికి గురయ్యారు. కుష్బూ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. అభిమానులు కూడా ఆమె పోస్ట్కు స్పందిస్తూ భారతీరాజా గురించి తమ జ్ఞాపకాలను పంచుకుంటున్నారు. గ్రామీణ నేపథ్య కథలకు కొత్త అర్థం చెప్పిన దర్శకుడిగా భారతీరాజా ప్రత్యేక గుర్తింపు పొందారు.

# ఉద్యాన పంటల ప్రాసెసింగ్, కోత అనంతర నిల్వ సాంకేతికతలపై హెచ్ఆర్డీ శిక్షణ ప్రారంభం

- రైతుల ఆదాయం పెంపునకు విలువ ఆధారిత ఉత్పత్తులు కీలకం

- వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ధనుంజయరావు









**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 10 (ప్రజా వీక్షణం)**

రైతుల ఆదాయం పెంపునకు విలువ ఆధారిత ఉత్పత్తులు ఎంతో కీలకమని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ కె.దనుంజయరావు తెలిపారు. తాడే పల్లిగూడెం మండలం వెంకట్రామన్న గూడెంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం విస్తరణ విభాగం ఆధ్వర్యంలో ప్రధాన ఉద్యాన పంటల ప్రాసెసింగ్, పంట అనంతర సాంకేతికతలు అనే అంశంపైమూడు రోజుల పాటు నిర్వహించనున్న మానవ వనరుల అభివృద్ధి (హెచ్ ఆర్డీ) శిక్షణ కార్యక్రమాన్ని ప్రాంగణం లోని కృషి విజ్ఞాన కేంద్రంలో బుధ వారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉప కులపతి డాక్టర్ దనుంజయరావు మాట్లాడుతూ భారతదేశం, పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో ప్రపంచంలో రెండో స్థానంలో నిలిచి ఉద్యాన రైతుల ఆదాయ వృద్ధి, పోషకాహార భద్రత, ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పంట కోత అనంతరం సరైన నిల్వ, రవాణా, ప్రాసెసింగ్ సదుపాయాల లేమి కారణంగా గణనీయమైన నష్టాలు సంభవిస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతు కష్టాలు తొలగిపోయి రైతులు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా ప్రకటించారని చెప్పారు. రైతుల నష్టాలను తగ్గించేందుకు ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, సమర్థవంతమైన సరఫరా వ్యవస్థల అభివృద్ధి అవసరమని, ఈ విషయంలో శాస్త్రవేత్తలు సాంకేతిక పరిష్కారం చూపాలన్నారు. మామిడి పల్ప్, టమాటా పేస్ట్, ఉల్లిపాయ పొడి, ఎండబెట్టిన పండ్లు, రెడీ-టు-ఈట్ ఉత్పత్తులు వంటి వాటికి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని, వీటిపై రైతులకు అవగాహన కల్పించాలని శాస్త్రవేత్తలను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ లో వివిధ రకాల మామిడి, నిమ్మ జాతి పంటలు, బొప్పాయి సాగులో దేశంలో అగ్ర స్థానంలో ఉందని, రాష్ట్రంలో ఉద్యాన ఉత్పత్తుల ప్రాసెసింగ్, ఎగుమతులకు అపార అవకాశాలున్నాయని, ఉద్యాన విశ్వవిద్యాలయం ఈ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తుందని ఉపకులపతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ సిహెచ్.రూత్ మాట్లాడుతూ ఉద్యాన పంటల ప్రాసెసింగ్, పంట అనంతర యాజమాన్య సాంకేతికతలను రైతులకు చేరవేయదానికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి నిధులతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం ఉద్యాన విశ్వవిద్యాలయం విలువ ఆదారిత ఉత్పత్తులపై ప్రచురించిన కరదీపికను ఉప కులపతి ఆవిష్కరించారు. విశ్వ విద్యాలయం పరిధిలోని 23 కృషి విజ్ఞాన కేంద్రాల్లో పని చేస్తున్న ఉద్యాన శాస్త్రవేత్తలు, హోమ్ సైన్స్ శాస్త్రవేత్తలు ఈ మూడు రోజుల శిక్షణకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉద్యాన బోర్డు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్ షెట్కర్, విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ బి. ప్రసన్నకుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డాక్టర్ టి. పద్మలత, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ విజయ పద్మ, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ చలపతిరావు, సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఈ.కరుణశ్రీ, డాక్టర్ ఈ.పద్మ, గకృషి విజ్ఞాన కేంద్రం ఇంచార్జి హెడ్ డాక్టర్ ఈ.రేఖ, శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

# నేడు వల్లంపట్లలో 33 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం

- పిలుపునిచ్చిన కూటమి నేతలు శీలం వెంకటేశ్వరరావు ,

- కేతవరం నాయకులు వెలిది నాగబాబు

**టి. నరసాపురం, జూన్ 10 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండల పరిధిలోని వల్లంపట్ల పంచాయతీలో నూతనంగా నిర్మించిన 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వెలిది నాగబాబు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ రోజు అనగా గురువారం (జూన్ 11) ఈ రోజు సాయంత్రం 3:00 గంటలకు నిర్వహించబోయే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్, పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ లు మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టి. నరసాపురం మండల తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు రైతాంగం పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నేతలు కోరారు. అలాగే ఈ పిలుపునిచ్చిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వర రావు, నాయుడు రామ కృష్ణారావు గౌడ్, కేతవరం ప్రధాన కార్యదర్శి వెలిది నాగబాబు, ఉపాధ్యక్షులు దవులూరి సూర్య నారాయణ, మండల తెలుగు యువత అధ్యక్షులు కాల్నీడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





# జూన్ 12 నుంచే బడుల పునఃప్రారంభం విద్యాశాఖ స్పష్టత

**జంగారెడ్డిగూడెం (దేవులపల్లి), జూన్ 10: (ప్రజా వీక్షణం)**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాఠశాలల పునఃప్రారంభంపై విద్యాశాఖ కీలక స్పష్టతనిచ్చింది. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులకు భిన్నంగా, ముందుగా ప్రకటించిన విద్యా క్యాలెండర్ ప్రకారమే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఈ నెల జూన్ 12, 2026 (శుక్రవారం) నుండి యధావిధిగా పునఃప్రారంభం కానున్నాయి. వేసవి సెలవులను పొడిగించే ప్రసక్తే లేదని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, దేవులపల్లిలోని బాపూజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం తందూర్తి దుర్గయ్య మాట్లాడుతూ... విద్యాశాఖ ఆదేశాల ప్రకారం తమ పాఠశాలలో నూతన విద్యా సంవత్సరానికి (2026-27) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జూన్ 12 నుంచే తరగతులు ప్రారంభమవుతాయని, విద్యార్థులు, తల్లిదండ్రులు సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఆయన కోరారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో జూన్ 13 (రెండో శనివారం), జూన్ 14 (ఆదివారం) రావడంతో అక్కడ పాఠశాలలను జూన్ 15కి వాయిదా వేసినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎలాంటి మార్పు లేదని, జూన్ 12 నుంచే బడులు తెరుచుకుంటాయని అధికారులు, పాఠశాల యాజమాన్యాలు స్పష్టం చేశాయి

# అత్యధిక కాలం ప్రధానిగా మోడీ రికార్డు

నెహ్రూ రికార్డును తిరగరాసిని మోడీ

**న్యూఢిల్లీ,జూన్10 (ప్రజా వీక్షణం)**



నరేంద్ర మోదీ భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టి బుధవారంతో 12 ఏళ్లు పూర్తయ్యాయి. అలాగే అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన అరుదైన రికార్డును కూడా ఆయన సొంతం చేసుకోనున్నారు. ఇప్పటివరకు ఈ రికార్డు నెహ్రూ పేరు మీద ఉంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక 1952 మే 13న ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1964 మే 27న మరణించేదాకా 4,398 రోజులపాటు నిరంతరాయంగా ఆ పదవిలో కొనసాగారు. కాంగ్రెసేతర పార్టీ తరపున రెండు సార్లు పూర్తికాలపు ప్రధానిగా పదేళ్లు పనిచేసి రికార్డు సాధించిన మోదీ.. ఎన్నికైన ప్రధానిగా నెహ్రూ రికార్డును అధిగమించనున్నారు. ఈ రకంగా ప్రధానిగా వరుసగా అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును నేటితో మోదీ తన ఖాతాలో వేసుకున్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూను అధిగమించి ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. మోదీ 2014 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి పదవిలో వరుసగా మూడోసారి కొనసాగుతున్నారు. బుధవారం తో ఆయన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. ఎన్నికైన ప్రధానమంత్రిగా పని చేశారు.

# ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్ర ణ సాధ్యం

## - ఆపరేషన్స్ డీజీపీ అనిల్ కుమార్








**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (ప్రజా వీక్షణం న్యూస్)**

ప్రజల భాగస్వామ్యం, సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను నియంత్రించ గలమని డిజిపి అనిల్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగం గా వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని మాంగళ్య కల్యాణ వేదికలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధి ఆపరేషన్స్ డీజీపీ అనిల్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిధుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజలు, యువత ఉద్దేశిస్తూ డిజిపి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గతంలో 1 లక్ష 73 వేలమంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తు న్నారని, దీని కారణంగా దేశ జీడీపీ 3శాతం నష్టం జరుగు తోందని మన తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది 7వేలకు పై ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో మరణించారని దీని కారణంగా ఎన్నో కుటుం బాలు రోడ్డున పడ్డాయని, ఎన్ని భారీ ప్రమాదాలు జరిగిన ప్రజల్లో మార్పు రావడం లేదని, విదేశాల్లో ట్రాఫిక్ రూల్స్ అతి కఠినంగా ఉంటాయని అక్కడ ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే వీళ్ళల్లో జరిమాలను విధించబడతా యని, కానీ మనదేశంలో మాత్రం ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే తక్కువగా జరిమానాలు విధించడం ద్వారా వాహనదారులకు భయం లేదని, మన దేశంలో రోడ్డు ప్రమాదాలకు ఇది కూడా ఒక కారణమని, ట్రాఫిక్ రూల్స్ మీ భద్రత కోసమని, ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నిబంద నాలు పాటిస్తే ఎన్నో రోడ్డు ప్రమాదాలను నివారించ గలమని, అరైవ్ అలైవ్ ముఖ్య ఉద్దేశం వాహన దారుడు స్వీయ రక్ష పాటిస్తూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, గత ఆరు నెలలుగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా వరంగల్ కమిషనరేట్ పరిధిలో 15 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గు ముఖం పట్టాయని, ప్రతి ఒక్కరు తమ వంతు భాద్యత భావిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రజల భాగస్వామ్యం రోడ్డు ప్రమాదలను నివారించ గలమని డీజీపీ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన రాష్ట్రం అలాగే రాష్ట్రంలో సంవత్సరంలో తొమ్మిది వందల హత్య జరుగు చుండగా, రోడ్డు ప్రమాదాల్లో మాత్రం ప్రతి సంవత్సరం సుమారు 8వేల మందికి పైగా మరణిస్తున్నారని ఇది ప్రతి ఒక్కరు ఆలోచించాల్సి న విషయమని, ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనం నడపటం ద్వారా ఈ సమస్య పరిష్క రించుకోగలమని తెలిపారు. కార్య క్రమం జరిగే ఆవరణలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలు సంబం ధించి ప్రమాదానికి గురైన వాహనా లను ప్రదర్శనకు ఉంచి ప్రమాదం జరిగిన తీరును అధికారులు డిజిపికి వివరించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే జరిగే పరిణామా లపై జాగృతి కళాబృందం, ట్రాఫిక్ పోలీసులు అవగాహ న సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డీజీపీ చేతుల మీదుగా డ్రైవింగ్ ప్రతిభ కనబరిచిన పోలీస్, ఆర్టీసీ డ్రైవర్లకు ప్రశంస పత్రాలను అందజేయగా, యువతకు హెల్మెట్లు, ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అంద జేశారు. చివరగా ట్రాఫిక్ నిబందనలు పాటిస్తామని స్థానిక యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో డిసిపిలు రాజ మహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ధార కవిత, అదనపు డిసిపి ప్రభాకర్ రావు, ఏసీపీలు భీమ్ శర్మ, నర్సయ్య, సత్యనారాయణ తో పాటు వెస్ట్ జోన్, ట్రాఫిక్ కు చెందిన ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఎండి హర్షద్ ను సన్మానించిన సర్పంచ్ శివ కుమార్

**దేవరకద్ర జూన్ 10 ప్రజా విక్షణం**

దేవరకద్ర నూతన తాహ సిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎండి హర్షద్ ను బుధవారము కార్యాలయంలో బసవయ్య పల్లి గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ గోవర్ధన్, విక్రమ్ రెడ్డి, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తామని ఆయన తెలిపారు.



# లాడ్జ్ నిర్వాహకులకు కౌన్సిలింగ్

## - ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (ప్రజా వీక్షణం న్యూస్)**

హనుమకొండ పోలీసులు బస్టాండ్ పరిసరాల్లో ఉన్న లాడ్జ్ నిర్వాహకులకు కౌన్సిలింగ్ చేయడం జరిగింది. వారి లాడ్జిలలో ఎటువంటి అసాంఘిక కార్య కలాపాలు జరగకుండా చూడాలని ఎవరైనా ఆ విధంగా చట్టా వ్యతిరేక పనులకు పాల్పడితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. లాడ్జి నిర్వాహకులు ఒక తీర్మానం చేసుకొని ఎవరు అటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఎట్టి పరిస్థితు ల్లో రూమ్ ఇవ్వడానికి వీల్లేదని ఆ విధంగా ఎవరైనా వారికి రూమ్ రెంట్ ఇచ్చి నట్లయితే వారిపై జరిమానా విధించేటట్టు తీర్మానం చేయడం జరిగిందని లాడ్జి నిర్వహకులు పోలీసులకు తెలిపారు.



# విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి

## - సామాజిక వేత్త డాక్టర్ మంజుల సాగంటి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (ప్రజా వీక్షణం న్యూస్)**



ఎన్నో మౌలిక సదుపాయాలు న్న ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని చేర్పించి నాణ్యమైన విద్యను వారికి అందించాల ని సామాజిక వేత్త డాక్టర్ మంజుల సాగంటి తల్లి దండ్రులని కోరారు.అత్యాధునిక డిజిటల్ తరగతి గదులు, ప్రయోగ శాలలు, లైబ్రరీలు, ఆటస్థలా లు మౌలిక వసతులు, ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియంలో బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, పౌష్టికాహా ర మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ వంటి సంక్షేమ పథకాలు, కార్పొరేట్ సంస్థల కు ధీటుగా ఉన్నత ప్రమాణా లతో అర్హత అనుభవం కలిగి, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా విద్యను అభ్యసించే అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆమె తెలిపారు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు భవిషత్తులో ఉన్నత విద్య అవకాశాల్లో, ఉద్యోగ అవకాశాల్లో అధిక ప్రయోజనం ఉంటుందని అన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్‌కు వరంగల్ ఎంపీ విజ్ఞప్తి

- రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్1950 పేరా3 ను తొలగించాలని వినతి
-మత మార్పిడితో కుల వివక్ష తొలగిపోదని కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ
- సమానత్వం, సామాజిక న్యాయం స్ఫూర్తికి అను గుణంగా నిర్ణయం తీసు కోవాలని విజ్ఞప్తి
- దళిత క్రైస్తవులకు విద్య, ఉద్యోగాల్లో రాజ్యాంగ బద్ధమైన అవకాశాలు కల్పించాలి
- రాజ్యాంగ ఆర్టికల్స్ 14, 15, 16, 46 స్ఫూర్తిని అమలు చేయాల్సిన అవసరం ఉంది
- జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సహా పలు కమిషన్ల సిఫార్సులను అమలు చేయాలని కోరిన ఎంపీ
- వరంగల్ పార్లమెంట్ పరిధిలోని దళిత క్రైస్తవ కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి
- కుల ఆధారిత సామాజిక వెనుకబాటుతనం మతం తో అంతరించదని స్పష్టం చేసిన ఎంపీ
- సమగ్ర రాజ్యాంగ సవరణల ద్వారా దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అందించాలని కమిషన్‌కు వినతి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (ప్రజా వీక్షణం న్యూస్)**

దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హోదా కల్పించేలా రాజ్యాంగం లోని కాన్స్టిట్యూషన్ (షెడ్యూల్డ్ కాస్ట్స్) ఆర్డర్, 1950లోని పేరా3ను తొల గించాలని కోరుతూ వరంగల్ పార్ల మెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్ చైర్‌పర్సన్‌ను ఢిల్లీలోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సమగ్ర వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, క్రైస్తవ మతాన్ని స్వీకరించినప్పటికీ షెడ్యూల్డ్ కులాల మూలాలు కలిగిన దళిత క్రైస్తవులు ఇప్పటికీ సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వివక్షను ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. మత మార్పిడి జరిగినంత మాత్రాన కుల ఆధారిత వివక్ష, సామాజిక వెనుకబాటుతనం తొలగి పోలేదని, అందువల్ల కేవలం మతాన్ని ఆధారంగా చేసుకుని ఎస్సీ హోదాను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వివరించారు. రాజ్యాంగం లోని ఆర్టికల్స్ 14, 15, 16 మరియు 46లో పొందుపరి చిన సమానత్వం, సామాజిక న్యాయం, బలహీన వర్గాల సంక్షేమ లక్ష్యాలకు అను గుణంగా దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పిం చాలని ఎంపీ కోరారు. గతం లో సిక్కులు, బౌద్ధులకు షెడ్యూల్డ్ కులాల గుర్తింపు ను విస్తరించిన నేపథ్యంలో, అదే సూత్రాన్ని దళిత క్రైస్తవుల విషయంలో కూడా అమలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ (2007) తో పాటు పలు కమిషన్లు చేసిన సిఫార్సుల ను ప్రస్తావిస్తూ, రాజ్యాంగం లోని పేరా3ను తొలగించి దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల హోదా కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కమిషన్ సిఫార్సు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.తెలంగాణలో, ముఖ్య ంగా వరంగల్ పార్లమెంట్ నియోజక



వర్గం లో సుమారు మూడు లక్షల మంది షెడ్యూల్డ్ కులాల మూలాలు కలిగిన క్రైస్తవు లు ఉన్నారని, వారికి ఎస్సీ హోదా కల్పించడం ద్వారా విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, రాజ్యాంగబద్ధమై న రక్షణలు అందు బాటులోకి వస్తాయని ఎంపీ పేర్కొ న్నారు సమానత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయం అనే రాజ్యాంగ విలువలను బలో పేతం చేసే దిశగా ఈ అంశం పై సానుకూల సిఫార్సు చేయాలని జస్టిస్ బాలకృష్ణ న్ కమిషన్‌ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

# దర్శక దిగ్గజం భారతీరాజ కన్నుమూత

## - తమిళ చిత్రపరిశ్రమ దిగ్భ్రాంతి

**చెన్నై,జూన్10 (ప్రజా వీక్షణం)**

తమిళ చలనచిత్ర చరిత్రలో గ్రామీణ కథలకు సరికొత్త దిశను చూపి, వెండితెరపై పల్లెటూరి అందాలను అత్యంత అద్భుతంగా ఆవిష్కరించిన సినీ దిగ్గజం, 'దర్శక ఇమయం' భారతీరాజా కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో భారతీయ సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే అద్భుత చిత్రాలను అందించి, ప్రేక్షకులను అలరించిన ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటును మిగిల్చింది. 1941 జూలై 17న తమిళనాడులోని తేని జిల్లా అల్లినగరంలో జన్మించిన భారతీరాజా, 1977లో విడుదలైన 16 వయతినిలే' చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేసి అప్పట్లోనే పెద్ద సంచలనం సృష్టించారు. అప్పటివరకు స్టూడియోలకే పరిమితమైన సినిమాలను అవుట్‌డోర్‌కు తీసుకొచ్చి, తమిళ సినిమాల్లో గ్రామీణ జీవన విధానాన్ని , అక్కడి సహజత్వాన్ని కళ్లకు కట్టినట్లు చూపించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అందుకే ఆయనను అభిమానులు, పరిశ్రమ వర్గాలు ఎంతో గౌరవంగా 'దర్శక ఇమయం' అని పిలుచుకుంటారు. ఆయన కెరీర్‌లో సిగప్పు రోజక్కల్, కిజక్కే పోగుం రైల్, అలైగల్ ఓయ్వతి÷–లలై, ముదల్ మరియాదై, కరుత్తమ్మ వంటి ఎన్నో క్లాసిక్ చిత్రాలను తెరకెక్కించారు. ఆయన మృతికి సినీ, రాజకీయ పరిశ్రమకు చెందిన పలువురు సంతాపం తెలిపారు.

# మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ

- పట్టణ సిఐ ఆది ప్రసాద్

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 10 (ప్రజా వీక్షణం)**

మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పట్టణ సిఐ బోణం ఆది ప్రసాద్ సూచించారు. జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు. తాడేపల్లిగూడెం డీఎస్పీ విశ్వనాథ్ పర్యవేక్షణలో పట్టణ పోలీసులు స్థానిక రామారావు పేటలో మహిళల భద్రతపై బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది ప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించే చట్టాలపై అవగాహనను పెంచుకోవాలన్నారు. మహిళలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పరిచయం లేని వ్యక్తులను నమ్మి వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు వంటివి పంచుకోవద్దని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఎలాంటి వేధింపులకు గురి చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. మహిళలపై ఎవరైనా నేరాలకు పాల్పడితే వారిపై ప్రభుత్వం నిర్దేశించిన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు. బాలికలను వేధింపులకు గురిచేసే వారిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైబైల్ ఫోన్ ద్వారా వాడే సోషల్ మీడియాను మైనర్లు కు దూరంగా ఉంచాలని, వాటి పై తల్లితండ్రులు అవగాహనా కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు బాదం శ్రీనివాసు, ప్రసాద్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# గొంతు నులిమి చంపేస్తామని బెదిరించి దోపిడీ.. 48 గంటల్లోనే నిందితుల అరెస్ట్!

- ఏలూరు టూ టౌన్ పోలీసుల చాకచక్యం
- రూ. లక్షల విలువైన బంగారం, సెల్‌ఫోన్, బైక్ స్వాధీనం
- పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కొమ్ము ప్రతాప్ శివ కిశోర్, (ఐపిఎస్ )

**ఏలూరు క్రైమ్, జూన్ 10:(ప్రజా వీక్షణం)**

నగరంలో కలకలం సృష్టించిన దోపిడీ కేసును ఏలూరు టూ టౌన్ పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. గొంతు నులిమి ప్రాణాలు తీస్తామని బెదిరించి, ఒక వ్యక్తి వద్ద నుంచి బంగారం, సెల్‌ఫోన్ అపహరించిన ఇద్దరు నిందితులను ఘటన జరిగిన 48 గంటల్లోనే పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన సొత్తును పూర్తిగా రికవరీ చేశారు. కేసు వివరాల్లోకి వెళ్తే... బాధితుడిని అడ్డగించిన ఇద్దరు దుండగులు, గొంతు నులిమి చంపేస్తామంటూ తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం అతని వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌ను లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏలూరు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తును వేగవంతం



చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పక్కా సమాచారంతో నిందితుల కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు.. కేవలం రెండు రోజుల్లోనే వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి: 76.833 గ్రాముల బంగారు ఆభరణాలు అలాగే ఒక వివో సెల్‌ఫోన్ నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.




బాధితుడి నుంచి పోయిన సొత్తును నూటికి నూరు శాతం రికవరీ చేయడంతో బాధితుడు ఊపిరి పీల్చుకున్నాడు. ఘటన జరిగిన 48 గంటల వ్యవధిలోనే కేసును ఛేదించి, నిందితులను పట్టుకోవడమే కాకుండా.. సొత్తును పూర్తిగా రికవరీ చేసిన టూ టౌన్ పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) కె.ప్రతాప్ శివ కిశోర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే చొరవతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి
- హనుమకొండ గోపాల్ పూర్ చెరువు పూడిక తీత, రీటైనింగ్ వాల్ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (ప్రజా వీక్షణం న్యూస్)**

గోపాల్ పూర్ ఊర చెరువు పూడికతీత పనులు, రీటైనిం గ్ వాల్ పనులను త్వరిత గతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం హనుమకొండ గోపాల్ పూర్ లోని ఊర చెరువు పూడిక తీత, రిటైనింగ్ వాల్ పనుల పురోగతిని సాగునీటిపారుద ల, మున్సిపల్ అధికారుల తో కలిసి క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిని సంబంధి త శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ పూడికతీత, రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను మరింత వేగ వంతం చేయాలన్నారు. అభివృద్ధి పనుల వేగవంతా నికి సంబంధిత శాఖల అధి కారులు చర్యలు చేపట్టాల న్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, సాగునీటిపారుదల శాఖ ఈఈ కిరణ్ కుమార్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

- టీ డబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యం లో కలెక్టర్ కు వినతి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (ప్రజా వీక్షణం న్యూస్)**

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో 100శాతం రాయితీ తో ఉచిత విద్యావకాశాలను కల్పించాలని టీడబ్ల్యూజే ఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు వినతి పత్రం అందజేశారు. వరంగల్ డీఈఓ రంగయ్య నాయుడు కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజే ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షు డు పొడేటీ అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మచ్చిక వెంకటేశ్వర్లు, కోశాధికారి గాయపు రాజు రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, నాయకులు బండారి బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో దారిద్ర్య రేఖకు దిగువ (బి.పి.ఎల్.) ఉన్న జర్నలిస్టులు వివిధ ఛానళ్లు, పత్రికలలో పని చేస్తూ జీవనాన్ని సాగిస్తు న్నారని అన్నారు.




# భారతీరాజా మృతి తీరని లోటు

- ఆయన దర్శకత్వంలో నటించడం గొప్ప అనుభూతి
- నివాళి అర్పించిన మెగాస్టార్ చిరంజీవి

**హైదరాబాద్,జూన్10 (ప్రజా వీక్షణం)**

విలక్షణ కథాంశాలతో యావత్ దేశాన్ని మెప్పించిన ఈ 'దర్శక శిఖరం' భారతీరాజా మరణవార్తతో అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాయి. ఆయన భౌతికకాయానికి నివాళులర్పించేందుకు సినీ ప్రముఖులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ విషాద సమయంలో మెగాస్టార్ చిరంజీవి సామాజిక మాధ్యమాల ద్వారా స్పందిస్తూ అత్యంత ఎమోషనల్ అయ్యారు. భారతీయ చలనచిత్ర రంగం ఇవాళ ఒక అసాధారణ కథకుడిని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెటూరి మట్టి పరిమళాలను, అచ్చమైన మానవ సంబంధాల సున్నితత్వాన్ని, అమాయకత్వంతో కూడిన ప్రేమను, సామాన్యుల జీవితాల్లోని భావోద్వేగాలను వెండితెరపై అద్భుతమైన కావ్యాలుగా మలిచిన ఘనత భారతీరాజా గారికే దక్కుతుందని చిరంజీవి కొనియాడారు. ఆయన సృష్టించిన చిత్రాలు కేవలం ప్రేక్షకులను అలరించడమే కాకుండా, రాబోయే ఎన్నో తరాల యువ దర్శకులకు దిక్సూచిలా, స్ఫూర్తిప్రదాతగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1987లో భారతీరాజా గారి దర్శకత్వంలో వచ్చిన క్లాసిక్ ఎమోషనల్ డ్రామా 'ఆరాధన' చిత్రంలో తామిద్దరం కలిసి పనిచేసిన మధుర జ్ఞాపకాలను చిరంజీవి ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఆ సినిమాలో తాను పోషించిన 'పులిరాజు' అనే వైవిధ్యమైన పాత్ర తన కెరీర్‌లో ఎప్పటికీ ప్రత్యేకమని, అటువంటి గొప్ప పాత్రను తనతో చేయించిన అదృష్టం ఆ దర్శకేంద్రుడి వల్లే దక్కిందని చెప్పారు. షూటింగ్ సమయంలో సినిమా పట్ల భారతీరాజా గారికి ఉన్న ప్యాషన్, ఆయన చూపించిన అంకితభావం, అంత పెద్ద దర్శకుడైనా ఆయనలో ఉన్న నిరాడంబరత్వం తన మనసుపై ఎనలేని ముద్ర వేశాయని మెగాస్టార్ గుర్తుచేసుకున్నారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని, ఆయన భౌతికంగా మనల్ని విడిచివెళ్లినా ఆయన చిత్రాల ద్వారా ఎప్పటికీ చిరస్మరణీయంగానే ఉంటారని పేర్కొంటూ, శోకతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మోడీకి వివిధ దేశాల నేతల అభినందనలు

- ఎక్స్ వేదికగా విషెస్ తెలిపిన మెలోనియా

**న్యూఢిల్లీ,జూన్10 (ప్రజా వీక్షణం)**

ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వివిధ దేశాధినేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇరుదేశాల మధ్య బలపడుతోన్న సంబంధాలను ప్రస్తావిస్తూ ఆమె ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీకి నా అభినందనలు. ఇటీవల రోమ్‌లో మళ్లీ మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. ఇరుదేశాల ప్రజల కోసం కొత్త అవకాశాలను సృష్టించే దిశగా ఒక ప్రత్యేకమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సంయుక్తంగా ప్రారంభించడం కూడా మంచి విషయం' అని మెలోనీ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు కలిసి ఉన్న ఫొటోను ఆమె పంచుకున్నారు. 'భారత్‌లో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన ప్రధాని మోదీకి అభినందనలు. ఈ ఘనత ఆయన దశాబ్దాల ప్రజాసేవకు, నాయకత్వానికి ఒక శక్తిమంతమైన నిదర్శనం' అని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. చారిత్రక మైలురాయికి చేరుకున్న ప్రధాని మోదీకి అభినందనలు. భారతదేశ అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ వేదికపై దాని స్థానాన్ని పెంపొందించడంలో ఆయన ఎంతో కృషి చేశారు. భారత్‌తో ఉన్న సన్నిహిత, సుదీర్ఘ స్నేహాన్ని మలేషియా గౌరవిస్తోంది. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు మన ప్రజలకు అవకాశాలను విస్తరించడంలో సహకారాన్ని కొనసాగించేం దుకు నేను ఎదురుచూస్తున్నా. మోదీ ఇలాంటి మరెన్నో ఘనతలు సాధించాలని.. భారత ప్రజలు శాంతి, శ్రేయస్సులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నా అంటూ మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం అభినందనలు తెలిపారు.



# సుపరిపాలన అతిపెద్ద పరీక్ష

- ఎక్స్ వేదికగా మోడీ పోస్ట్

**న్యూఢిల్లీ,జూన్10 (ప్రజా వీక్షణం)**

ప్రధాని నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారు. భారత్‌లో సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన నేతగా ఆయన నిలిచారు. ఈసందర్భంగా తన 12 ఏళ్ల పాలనపై మోదీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. 'ప్రజా సేవ అనేది సుపరిపాలనకు అతిపెద్ద పరీక్ష. వినయం, అంకితభావం, కర్తవ్య దీక్షతో అవిశ్రాంతంగా పనిచేసే వ్యక్తి మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందగలడు' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేకమంది ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టులు పెడుతున్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# గుజరాత్ మోడల్‌తో దూసుకు వచ్చిని మోడీ

## - దేశ ప్రజల ఆలోచనలపై గురిపెట్టిన గుజరాత్ మోడల్
## - వరుసగా ఆరు సాధారణ ఎన్నికల్లో ఘన విజయం
## - మూడుసార్లు గుజరాత్ సిఎంగా..మరో మూడు సార్లు ప్రధానిగా రికార్డు

న్యూఢిల్లీ,జూన్10 (ప్రజా వీక్షణం)

ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ ప్రజల్ని మెప్పిస్తేనే అధికార పీఠం దక్కుతుంది. ఒక్కసారి పవర్లోకి రావడమే గొప్ప అనుకుంటున్న తరుణంలో.. దశాబ్దాల పాటు ప్రభుత్వాధినేతగా కొనసాగటం, అందులోనూ సుదీర్ఘకాలం ఎన్నికైన ప్రధానిగా ఉండటం చిన్న విషయం కానే కాదు. అందులోనూ విభిన్న రాజకీయ పరిస్థితులు, సవాళ్ల మధ్య కూడా విజయపథంలో కొనసాగాలంటే.. ఆ నేతకు ఏవో ప్రత్యేక లక్షణాలు కచ్చితంగా ఉండాలి. ఆ లక్షణాలే మోడీని సుదీర్ఘకాలం కొనసాగుతున్న ఎన్నికైన ప్రధానిగా చేసాయి. అసలు మోడీ అధికార ప్రస్థానమే చాలా వింతగా మొదలైంది. ఆ తర్వాత కూడా ప్రతి మలుపులోనూ ప్రత్యర్థుల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తూ.. మోడీ అధికారంలో కొనసాగుతూ వచ్చారు. నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. వరుసగా ఆరు ఎన్నికల్లో అంటే మూడు సార్లు అసెంబ్లీ, మూడు సార్లు లోక్‌సభ ఎన్నికల్లో.. ఒక పార్టీని విజయ తీరాలకు చేర్చిన ఘనత కూడా ఆయనకే దక్కింది. ముఖ్యమంత్రిగా ఎక్కువకాలం పనిచేసిన అనుభవంతో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అరుదైన నాయకుడిగా కూడా మోడీ గుర్తింపు పొందారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాల్ని ప్రజలు చూసే కోణం కూడా మారింది. అవినీతిని, అరాచకత్వాన్ని, కుటుంబ పాలనను, పైరవీ రాజ్‌ను, బుజ్జగింపు రాజకీయాలకు.. బలమైన ప్రత్యామ్నాయం కావాలనే ఆలోచన మోడీ రేకెత్తించలిగారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు.. అభివృద్ధి రాజకీయాలకు మధ్య బ్యాలెన్స్ తీసుకు రాగలిగారు. మోడీ బ్రాండ్ మేనేజ్ మెంట్ లోనే సక్సెస్ సీక్రెట్ ఉందంటున్నారు విశ్లేషకులు. గుజరాత్ సీఎం అయినప్పట్నుంచీ ఇప్పటిదాకా.. ప్రతి ఐదేళ్లకు మోడీ తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటున్నారు. గుజరాత్ సీఎం అయ్యేనాటికి మోడీకి అసలు ఇమేజే లేదు. ఆయన కేవలం ఆరెస్సెస్ ప్రచారక్ మాత్రమే. కానీ 2002లో హిందూ హృదయ సామ్రాట్ అయ్యారు. దీంతో ఆరెస్సెస్ ప్రచారక్ అనే స్థాయి దాటేసి.. చాలా పెద్ద హిందుత్వ వాదిగా అవతరించారు. మళ్లీ 2007 వచ్చేసరికి మోడీ గుజరాత్ ను అభివృద్ధి చేసిన సమర్థ పాలకుడిగా బ్రాండ్ సృష్టించారు. ఈ బ్రాండే మరింత పెరిగి గుజరాత్ మోడల్ గా దేశమంతా ప్రచారమైంది. ఈ గుజరాత్ మోడల్ ప్రభావం ఎంతగా ఉందంటే.. అభివృద్ధికి గుజరాత్ ను పర్యాయపదంగా మార్చిన మోడీ ప్రధాని అయితే.. దేశం కూడా కచ్చితంగా మారుతుందని మెజార్టీ ప్రజలు నమ్మారు. అదే మోడీ 2019 ఎన్నికల నాటికి.. దేశాన్ని గర్వపడేలా చేసిన నేతగా రూపాంతరం చెందారు. తర్వాత 2024 ఎన్నికల సమయంలో రాముడ్ని అయోధ్యకు తెచ్చిన నేతగా బ్రాండ్ సృష్టించుకున్నారు. ఇలా ప్రతి దశలోనూ విపక్షం పోటీ ఇవ్వలేని స్థాయిలో బ్రాండ్ బిల్డింగ్ చేసుకుంటూ విజయప్రస్థానం కొనసాగిస్తున్నారు మోడీ. రాజకీయ అవసరాలకు తగ్గట్టుగా మోడీ సరికొత్త బ్రాండ్ ఇమేజ్ ను సృష్టించుకుంటూ వచ్చారు. హిందూ హృదయ సామ్రాట్ అనేది గుజరాత్ వరకు సరిపోయింది. దేశ రాజకీయాలపై ఫోకస్ పెట్టగానే.. దేశాన్ని మార్చగల నేతగా అవతరించారు. క్రమంగా వికాస్ పురుష్ గా, విశ్వగురువుగా తనను తాను ప్రొజెక్ట్ చేసుకున్నారు. ఈ దృక్పథం కార్పొరేట్లను కూడా మెప్పించింది. సుస్థిర సమగ్ర అభివృద్ధి, పెట్టుబడులకు రెడ్ కార్పెట్, అవినీతికి చెక్ లాంటివి అందరికీ నచ్చాయి. అసలు మోడీ రాజకీయం చేసే తీరే చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఒక్కసారి అనుకున్నారంటే.. ఆరు నూరైనా



ఆ పనైందాకా నిద్రపోరు మోడీ. అలాగే మోడీ పొలిటికల్ డిక్షనరీలో అసాధ్యం అనే పదానికి చోటులేదు. ఎంత కష్టమైనా పడి అనుకున్నది సాధించాలనే తపనతో పనిచేస్తారు. మోడీ రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు. సాధారణ రాజకీయ నేతలు సంకోచించే నిర్ణయాలను కూడా ఆయన అలవోకగా తీసుకుంటారు. ఆ లక్షణాన్ని తన బలంగా చెప్పుకుంటారు మోడీ. దేశంలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వస్తుందనే విషయం కూడా ఎవ్వరి ఊహకూ అందని విషయం. దాన్ని ఒక్కసారి కాదు.. ఏకంగా రెండుసార్లు సాధ్యం చేశారు మోడీ. అంతేకాదు వరుసగా మూడోసారి కూడా మిత్రుల మద్దతుతో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారు. ఇలా తన పనైపోయిందని ప్రత్యర్థులు భావించిన ప్రతిసారీ.. దిమ్మతిరిగే జవాబిచ్చిన ట్రాక్ రికార్డు ఆయనకు ఉంది. బలహీనతల్ని కూడా క్రమంగా బలాలుగా మార్చుకోవడం ఎలాగో మోడీ స్వీయ అనుభవంతో నేర్చుకున్నారు. అందుకోసం సరికొత్త వ్యూహాల అమలుకు, వినూత్న ఆలోచనలు చేయటానికి ఆయన ఎప్పుడూ వెనుకాడరని సహచరులు చెబుతుంటారు. 2024 లోక్‌సభ ఎన్నికల్ని ప్రామాణికంగా తీసుకుంటే.. ఆ ఎన్నికల్లో మిత్రులతో కలిసి మోడీ విజయం సాధించారు. హ్యాట్రిక్ పీఎం అనే ట్యాగ్ వచ్చినా.. ఆయన ఎక్కడా రెస్ట్ తీసుకోలేదు. ఆ ఎన్నికల తర్వాత కొన్ని నెలల వ్యవధిలో వచ్చిన మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలకు ముందు నుంచే వ్యూహరచన చేశారు. ఎన్నికలు రాగానే ఆ వ్యూహాన్ని పక్కాగా అమలు చేసి.. అనుకున్న ఫలితం సాధించారు. అక్కడితో ఆగితే ఆయన మోడీ ఎందుకవుతారు. అసలు ఎన్ని విజయాలు సాధించినా తృప్తి పడటం మోడీకి ఇష్టం ఉండదు. రాజకీయ నేతగా ఒక్క గెలుపుతోనో.. కొన్ని విజయాలతోనే సంతృప్తి చెందితే.. ఇక భవిష్యత్తు ఉండదనేది ఆయనకు ఆయనగా పెట్టుకున్న రాజకీయ సూత్రం. దేశంలోనే అత్యంత విజయవంతమైన నేతగా ఉన్నా కూడా మోడీ తాను పెట్టుకున్న సూత్రాల విషయంలో రాజీ పడరు. ఓవైపు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూనే.. మరోవైపు వ్యక్తిగతంగా తన రాజకీయ సూత్రాల్ని కూడా మేళవించి ఎన్నికల్లో ప్రయోగించటం మోడీకి అలవాటు.

# అంటరాని పార్టీ అన్న ముసుగును తొలగించుకున్న బిజెపి

## - బిజెపిని ప్రజలకు చేరువ చేయడంలో మోడీ విజయం
## - ప్రాంతీయ పార్టీల నేతలు మోడీతో దోస్తీకి రెడీ
## - విజయం సాధించడమే లక్ష్యంగా మోడీ ఎత్తులు- ప్రజలతో నేరుగా కనెక్ట్ అయ్యేలా కార్యక్రమాలు

న్యూఢిల్లీ,జూన్10 (ప్రజా వీక్షణం)

బిజెపి అంటే ఒకప్పుడు అంటరాని పార్టీ. బీజేపీ అంటే బ్రాహ్మణుల పార్టీ అనే భావన. కానీ ఇప్పుడా భావన లేదు. బిజెపి సిద్ధాంతాలను పూర్తిగా మార్చేసిన ఘనత మోడీదే. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చారు. అలాగే బీజేపీలో చేరాలంటే ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉండాలనే నిబంధనలకు నీళ్లొదిలారు. ఎవరైనా చేరొచ్చని, బీజేపీ కూడా మిగతా పార్టీల్లాంటిదేనని లిబరల్ లుక్ ఇచ్చారు. బీజేపీ అంటే పెద్దగా ఆసక్తి లేనివాళ్లు, అసలు రాజకీయాలపై ఇంట్రస్ట్ లేని వాళ్లు కూడా మోడీని చూసి పార్టీలో చేరుతున్నారని బీజేపీ నేతలే ఒప్పుకుంటున్న పరిస్థితి. ఆ స్థాయిలో బీజేపీలో మోడీ హవా నడుస్తోంది. వరుస ఎన్నికల్లో విజయాలు ఆయనకు ఆషామాషీగా రాలేదు. అవినీతి కనిపించని పాలన, జనాన్ని ఆకట్టుకునే ప్రసంగాలు, ప్రత్యర్థుల్ని ఆశ్చర్యపరిచే వ్యూహాలు.. ఇలా మోడీ అమ్ముల పొదిలో చాలా అస్త్రాలున్నాయి. దేశంలో కాంగ్రెస్ ధాటికి తట్టుకోలేక ప్రాంతీయ పార్టీల ప్రాపకం కోసం చూస్తున్న బీజేపీకి.. మోడీ ఆశాకిరణంలా దొరికారు. ఇప్పుడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి అన్ని పార్టీలూ అర్రులు చాస్తున్నాయంటే.. దానికి మోడీ మ్యాజిక్కే కారణం. కింది స్థాయి నుంచి అంచెలంచెలుగా బీజేపీలో ఎదిగిన మోడీ.. ఇప్పుడు పార్టీలో సర్వంసహా ఆధిపత్యాన్ని సంపాదించారు. మరే నేతకూ సాధ్యం కాని రీతిలో కొంతవరకు వ్యక్తిపూజ సంస్కృతిని కూడా తీసుకొచ్చారు. పార్టీ స్వరూపాన్ని పూర్తిగా మార్చేశారు. దేశంలో రాజకీయం చేయడం ఒక ఎత్తైతే.. ఎన్నికల రాజకీయం మరో ఎత్తు. చాలా మంది నేతలకు ఈ సూక్ష్మం తెలియకే రాజకీయ తెరపై కొంతకాలం వెలిగి తెరమరుగైపోతున్నారు. కానీ మోడీ మాత్రం ఎన్నికల రాజకీయాన్ని పూర్తిస్థాయిలో ఔపోసన పట్టారు. అసలు ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య పండగ అని ప్రకటించిన తొలి అగ్రనేత మోడీనే అంటే అతిశయోక్తి కానే కాదు. మిగతా నేతల్లా ఎన్నికలప్పుడే వాటి గురించి ఆలోచించే నేత కాదు మోడీ. అనుక్షణం ఎన్నికల చుట్టే ఆయన ఆలోచనలు తిరుగుతాయి. ప్రధానిగా లోక్‌సభ ఎన్నికల్లో గెలిస్తే చాలనుకునే వ్యక్తి కూడా కాదు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం దక్కింది కొన్నాళ్లు రిలాక్స్ అవుదాం అని కూడా మోడీ ఆలోచించరు. ఎప్పటికప్పుడు జరుగుతున్న ఎన్నికల గురించే కాకుండా.. జరగబోయే ఎన్నికల గురించి కూడా ఆలోచించటం ఆయన నైజం. అంతకుముందు ఎన్నికలొస్తే చాలు అన్ని పార్టీల మాదిరే బీజేపీ కూడా టెన్షన్ పడేది. పైస్థాయి నేతలకు తగ్గట్టుగానే కిందిస్థాయిలో కార్యకర్తలు కూడా తీవ్ర ఒత్తిడిలో ఉండేవారు. కానీ మోడీ వచ్చాక ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు మిగతా పార్టీలకు భిన్నంగా ఎన్నికలు వస్తే బీజేపీ మరింత ఉత్సాహంగా పనిచేస్తోంది. పై స్థాయి నుంచి కిందిస్థాయి సరికొత్త వ్యూహరచన కనిపిస్తోంది. దీనికి మోడీ ఇచ్చిన స్ఫూర్తే కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎన్నికల్ని పండగలా సెలబ్రేట్ చేసుకుని.. ప్రజల ఆశీర్వాదం తీసుకునే అద్భుత అవకాశంగా చూడాలనే మోడీ సరికొత్త థియరీ.. ఎన్నికల విషయంలో బీజేపీ దృక్పథాన్నే మొత్తంగా మార్చేసింది. అప్పటి నుంచి ఆ పార్టీకి ఎప్పుడూ ఊహించని ఫలితాలు చాలా అలవోకగా వస్తున్నాయి. కొన్నిసార్లు బీజేపీ సాధిస్తున్న ఫలితాల్ని చూసి.. ప్రత్యర్థులు కూడా ఏదో జరిగిందని అనుమానించే పరిస్థితి. కొందరు ప్రత్యర్థులు బీజేపీ గెలుపు సూత్రాల్ని కొంతవరకు అర్థం చేసుకున్నా.. ఇంతవరకూ ఎవరూ పూర్తిస్థాయిలో మోడీ నాయకత్వంలోని బీజేపీ ఎన్నికల పద్మవ్యూహాన్ని ఛేదించలేకపోయారు. ఎన్నికల విషయంలో మోడీ పనితీరు, ఆలోచన పద్ధతి ఎలా ఉంటుందో చెప్పటానికి ఆయన సుదీర్ఘ రాజకీయాన్ని పరిశీలించాల్సిన పని లేదు. గత రెండేళ్ల కాలంలో ఆయన వ్యవహారశైలి చూస్తే సరిపోతుంది. ఎన్నికల ప్రచారం విషయంలో మోడీకి విసుగు లేదు. అలుపు రాదు. తాను ప్రచారం చేసే రాష్ట్రంలో బీజేపీ గెలుపు అవకాశాలు, పార్టీ అస్తిత్వం.. ఇవేవీ ఆయనసలు పట్టించుకోరు. ఏ రాష్ట్రంలో అయినా.. ఏ ప్రాంతంలో అయినా బీజేపీ జెండా ఎగిరేలా చేయటానికి తనకు చేతనైనంత పని చేయాలనే ఏకైక లక్ష్యంతో మోడీ పనిచేస్తారు. ఎన్నికల ప్రచారం అంటే మూస పద్ధతుల్లో కాకుండా.. రాష్ట్రాన్ని బట్టి.. అక్కడి ప్రజల ఆలోచన తీరును బట్టి.. శైలి మార్చుకోవాలని ఆయన సూచిస్తారు. స్వయంగా పాటిస్తారు కూడా. బీజేపీ ఎంత ప్రచారం చేసినా.. దక్షిణాదిలో అనుకున్న ఫలితాలు రావడం లేదన్న ఆ పార్టీ నేతల మాటల్ని ఆయన లైట్ తీస్కుంటారు. గెలిచేదాకా ప్రచారం చేస్తూనే ఉండాలంటారు. ఆ పట్టుదలతోనే గతంలో బీజేపీ గెలవని ఈశాన్య, తూర్పు రాష్ట్రాల్లో గెలిచిందనేది మోడీ నమ్మకం. ఇప్పటివరకూ కాషాయ



పార్టీ ఖాతా తెరవని రాష్ట్రాల్లోనూ ఇదే సూత్రం అమలుచేయాలనేది మోడీ వ్యూహం. ఇక్కడ కేవలం వ్యూహరచన చేయటమే కాదు.. ఆ వ్యూహాన్ని కచ్చితంగా అమలు చేయడంలోనూ ఆయన ఎప్పుడూ వెనకడుగు వేయరు. మొన్నటి ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఉన్న మోడీ.. ఆ రాష్ట్రాల్లోప్రచారం చేస్తూనే.. వచ్చే ఏడాది ఎన్నికలు జరిగే పంజాబ్‌లోనూ ప్రచారానికి వెళ్లారు. అలా చూసుకుంటే.. ఎన్నికల ప్రచారం విషయంలో మోడీ అందరికంటే ముందుం టారని చెప్పాలి. మోడీ ఎన్నికల ప్రచారం కూడా భిన్నంగానే ఉంటుంది. తన ప్రచారానికి ఎంత ఫలితం వచ్చిందో.. తనకు తానుగా బేరీజు వేసుకుంటారు. పార్టీలో తనను అడిగేవారు ఎవరూ లేకపోయినా.. ఆత్మసాక్షికి సమాధానం చెప్పుకునేలా పనిచేయాలనుకుంటారు మోడీ. ఈ చిత్తశుద్ధితో ప్రచారం చేస్తారు కాబట్టి.. మోడీ రోడ్‌షోలు, సభలు.. చాలావరకు విజయవంతమౌతాయి. దేశంలో ఎక్కువ మంది జనం మోడీతో నేరుగా కనెక్టవుతున్నారు. భిన్నాభిప్రాయాలున్నా.. భిన్నమైన రాజకీయ పార్టీల సానుభూతి పరులుగా ఉన్నా..ఏ సందర్భంలో అయినా మోడీతో కనెక్ట్ అవుతున్నారు. మార్కెటింగ్ లో కీలకంగా భావించే పబ్లిక్ రిలేషన్ అనే పాయింట్ ను మోడీ ప్రభావశీలంగా ఉపయోగిస్తున్నారు. సక్సెస్ కూడా అవుతున్నారు. మెజార్టీ ప్రజలతో మోడీ నేరుగా సంబంధం పెట్టుకున్నారు. మోడీ మన మనిషి అని చాలా మంది అనుకునేలా చేసుకుంటున్నారు. జనంతో మోడీకి ఉన్న ఈ కనెక్షన్ సిద్ధాంతాలు, భావజాలాలు, పార్టీలకు అతీతంగా పనిచేస్తోందని ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. ఈ బలమైన బంధమే మోడీని విజేతగా నిలబెడుతోంది.

# మాతృభూమిపై గౌరవం.. కర్మభూమిపై సంక్షేమం..

## - దేశానికే అంకితమైన మోడీ జీవితం:
## - పవన్ కళ్యాణ్

అమరావతి,జూన్10 (ప్రజా వీక్షణం)



దేశ సేవలో ప్రధాని మోదీ 4,399 రోజుల పాలన పూర్తి అయ్యిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ స్పందిస్తూ.. మోదీ సేవలను కొనియాడారు. 'మాతృభూమిపై గౌరవం.. కర్మభూమిపై సంక్షేమం.. దేశానికే అంకితమైన జీవితం' అని అన్నారు. దేశానికి నిస్వార్థ సేవ చేస్తున్న ప్రధానమంత్రి మోదీ, ఎన్డీఏ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గత 12 ఏళ్లలో ఎన్డీయే ప్రభుత్వం ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్‌ను బలమైన దేశంగా తీర్చిదిద్దిందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ భద్రత మరింత పటిష్ఠమైందని, ఆధునికీకరణ దిశగా భారత సాయుధ దళాలకు కొత్త శక్తి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌కు కీలక స్థానం లభించిందని, జీ-20 సమ్మిట్ విజయవంతంగా నిర్వహించడం ద్వారా ప్రపంచ దృష్టి భారత్ వైపు మళ్లిందని పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్‌కు బలమైన స్వరంగా భారత్ ఎదిగిందని వ్యాఖ్యానించారు. డిజిటల్ ఇండియా విప్లవం ద్వారా ప్రజలకు సేవలు చేరువయ్యాయని పవన్ అన్నారు. జనధన్-ఆధార్-మొబైల్ అనుసంధానంతో పారదర్శక పాలన సాధ్యమైందని చెప్పారు. యూపీఐ, డీబీటీ వ్యవస్థలతో డిజిటల్ చెల్లింపులు వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద కోట్ల మందికి వైద్య భరోసా లభిస్తోందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు సొంత ఇళ్ల కల సాకారమవుతోందని పవన్ ప్రస్తావించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు సదుపాయం కల్పించారన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాల్లో భారీ అభివృద్ధి సాధించారని చెప్పారు. వందే భారత్ రైళ్లతో రవాణా రంగంలో కొత్త శకం మొదలైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రధాని మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయ మని ఉప ముఖ్యమంత్రి అన్నారు. 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వికసిత భారత్ 2047 సాధనలో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామ్యం వహిస్తుందన్నారు. భిన్నత్వమే భారతదేశ బలమని, భాషలు భారత గర్వకారణమన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉంటామని, విభజన శక్తులను ధీటుగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. జై హింద్.. జై భారత్ అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ప్రతిపక్ష బాధ లేని నెహ్రూ

న్యూఢిల్లీ,జూన్10 (ప్రజా వీక్షణం)

స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి దేశ జనాభా దాదాపు 34 కోట్లు. కానీ, మోడీ 2014లో పదవి చేపట్టే సమయానికి దేశ జనాభా 131 కోట్లు. ప్రస్తుతం 146 కోట్లు అని అంచనా. ఇన్నేళ్లలో దేశంలో ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీల భాగస్వామ్యం కూడా పెరిగింది. దేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1951-52లో 53 రాజకీయ పార్టీలు పోటీ చేశాయి. 2014 లోక్‌సభ ఎన్నికల సమయానికి దేశంలో 464 పార్టీలు పోటీచేయగా, 2024 ఎన్నికల సమయానికి 744 పార్టీలు పోటీ చేశాయి. దేశ తొలి ఎన్నికల సమయంలో 17 కోట్ల మంది ఓటు వేయగా, 2014 నాటికి దాదాపు 84 కోట్ల మంది ఓటు వేశారు. నెహ్రూ హయాంలో కాంగ్రెస్ ఆధిపత్యమే ఎక్కువగా ఉండేది. అప్పట్లో 489 లోక్‌సభ స్థానాలుంటే అందులో 364 సీట్లు కాంగ్రెస్ దక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించిన నెహ్రూకు ఆ కాలంలో పెద్దగా జాతీయ స్థాయి ప్రతిపక్షం ఎదురుకాలేదు. ఆయన సెక్యులర్ ఐక్యత సిద్ధాంతంతో దేశాన్ని నడిపించారు.

# భారతీరాజా గొప్ప సృష్టికర్త

## - దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ నివాళి

అమరావతి,జూన్10 (ప్రజా వీక్షణం)

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ లెజెండరీ దర్శకుడు భారతీరాజా మృతి పట్ల స్పందిస్తూ ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన భారతీరాజా మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసిన వర్మ.. ఆయన కేవలం ఒక దర్శకుడు మాత్రమే కాదని, సినిమా రంగాన్ని కొత్త కోణంలో చూపించిన ఒక గొప్ప సృష్టికర్త అని వర్మ అభివర్ణించారు.భారతీయ చలనచిత్ర రంగానికి 'శ్రీదేవి' లాంటి దేశంలోనే అతిపెద్ద లేడీ సూపర్ స్టార్‌ను అందించడమే కాకుండా.. సత్యజిత్ రే మార్క్ 'యదార్థవాదాన్ని' హృషికేష్ ముఖర్జీ తరహా 'పాత్రలను', బసు ఛటర్జీ శైలి 'సిట్యుయేషనల్ కామెడీలను' భారతీరాజా అద్భుతంగా మిక్స్ చేశారంటూ వర్మ చెప్పుకొచ్చాడు. నేల విడవని సంప్రదాయాలు, మన మూలాలకు దగ్గరగా ఉండే కథలతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆయన కనెక్ట్ చేశారు. భాషలతో సంబంధం లేకుండా అందరి హృదయాలను గెలుచుకున్న ఆయన ఒక నిజమైన సృష్టికర్త అంటూ రామ్ గోపాల్ వర్మ రాసుకొచ్చాడు.

# తనదైన ముద్ర వేసిన దర్శకుడు భారతీరాజా

## - ఎక్స్ వేదికగా నివాళి అర్పించిన పవన్ కళ్యాణ్

అమరావతి,జూన్10 (ప్రజా వీక్షణం)

ప్రముఖ దర్శకులు భారతీరాజా మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. భారతీరాజా మృతిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. తమిళ, తెలుగు చిత్రాలపై భారతీరాజా తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఆయన తెలుగులో దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' ఇప్పటికీ చూడదగ్గ విధంగా ఉంటుందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలను భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు పవన్ తెలిపారు. 'ప్రముఖ దర్శకులు భారతీరాజా కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తమిళ, తెలుగు చిత్రాలపై భారతీరాజా తనదైన ముద్ర వేశారు. గ్రామీణ నేపథ్యం, పల్లె ప్రజల జీవనం, ప్రేమానుబంధాలను, టీనేజర్స్‌కు ఉండే ఆకర్షణలు లాంటివి చూపించడంలో ఆయన శైలి ప్రత్యేకమైనది. ఆయన తెలుగులో దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' ఇప్పటికీ చూడదగ్గ విధంగా ఉంటుంది. ఆ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు ప్రేక్షకులను మెప్పించాయి. అన్నయ్య చిరంజీవితో 'ఆరాధన' చిత్రం రూపొందించారు.

# వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ప్రతిభావంతుడు సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్. ప్రశంసలు

భారత క్రికెట్ రంగంలో సరికొత్త సంచలనం 15 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారాడు. ఐపీఎల్ సీజన్ లో దాదాపు 800 పరుగులు సాధించి, టోర్నమెంట్ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో 'ఆరెంజ్ క్యాప్' గెలుచుకున్న ఆటగాడిగా వైభవ్ రికార్డు సృష్టించాడు. అతని అసాధారణ ప్రదర్శన చూసిన సెలక్టర్లు.. ఏరికోరి అతడిని భారత జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. దీని ద్వారా పురుషుల అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలోనే టీమిండియా పిలుపు అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్ర పుటల్లోకెక్కాడు. కేవలం ఐపీఎల్ మాత్రమే కాదు.. వైభవ్ సూర్యవంశీ వయసు విభాగాల క్రికెట్ లో, దేశీవాళీ (డొమెస్టిక్) సర్క్యూట్ లో, జూనియర్ అంతర్జాతీయ క్రికెట్ లోనూ రికార్డు బద్దలు కొట్టే ప్రదర్శనలతో ఆకట్టుకున్నాడు. ఇటీవల భారత్ సాధించిన అండర్-19 ప్రపంచకప్ విజయంలోనూ అతను కీలక పాత్ర పోషించాడు. పరిమిత ఓవర్ల (లిమిటెడ్ ఓవర్స్) క్రికెట్ లో తన అపారమైన ప్రతిభను ఇప్పటికే నిరూపించుకున్న ఈ యువ సంచలనం.. భవిష్యత్తులో రెడ్-బాల్ (టెస్ట్) క్రికెట్ లో కూడా ఇదే రీతిన రాణించగలడా? అసలు అతనికి టెస్ట్ క్రికెట్ ఆడాలనే ఆసక్తి ఉందా? అనే ప్రశ్నలు ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బ్యాటర్‌గా పేరొందిన సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్.. వైభవ్ సూర్యవంశీని "అద్భుతమైన ప్రతిభావంతుడు" అని కొనియాడారు. అయితే అతను టెస్ట్ క్రికెట్ వైపు అడుగులు వేస్తాడా లేదా అనేదానిపై ఆదివారం ఒక ఇంటర్వ్యూలో డివిలియర్స్ తన అభిప్రాయాలను పంచుకున్నారు."అవును, అతను అద్భుతమైన టాలెంట్. కానీ రెడ్-బాల్ క్రికెట్ గురించి నేను కచ్చితంగా సమాధానం చెప్పలేను. అతను అనుకుంటే టెస్ట్ క్రికెట్ ఆడగలడు, కానీ ఇక్కడే పెద్ద ప్రశ్న వస్తుంది.. అతనికి నిజంగానే టెస్ట్ క్రికెట్ ఆడాలని ఉందా? దానికి కాలమే సమాధానం చెబుతుంది. అతనికి ఆ సామర్థ్యం, ప్రతిభ ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే టెస్ట్ క్రికెట్ అంత సులువు కాదు, కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. నా అభిప్రాయం ప్రకారం అతను టెస్ట్ క్రికెట్ ఆడాలని నేను కోరుకుంటున్నాను, కానీ ఆడతాడా అనేది అనుమానమే. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూద్దాం" అని డివిలియర్స్ వ్యాఖ్యానించారు. ఇంత చిన్న వయసులోనే వైభవ్‌కు భారత జట్టులో చోటు కల్పించాలనే సెలక్టర్ల నిర్ణయాన్ని డివిలియర్స్ పూర్తిగా సమర్థించారు. "సెలక్టర్లు ఖచ్చితంగా సరైన నిర్ణయం తీసుకున్నారు. ఇంతటి ధైర్యమైన నిర్ణయం తీసుకున్నందుకు వారికి అభినందనలు. అతను ఇంకా చాలా చిన్నవాడని, అనుభవం లేదని పక్కన పెట్టడం చాలా సులువు. కానీ వైభవ్ తన ప్రతిభతో ఆ తలుపులు బద్దలు కొట్టాడు. భారత టీ20 జట్టులో స్థానానికి అతను పూర్తి అర్హుడు. అతని పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను" అని ఏబీ డివిలియర్స్ పేర్కొన్నారు.




## ఆఫ్ఘనిస్తాన్‌తో వన్డే సిరీస్‌కు కోహ్లీ దూరం




ఇండియా క్రికెట్ ఫ్యాన్స్‌కు ఒకేసారి గుడ్ న్యూస్, బ్యాడ్ న్యూస్ వచ్చాయి. ఆఫ్ఘనిస్తాన్‌తో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టీమిండియా సీనియర్ ప్లేయర్స్ రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా జట్టులోకి తిరిగి రానున్నారు. బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్వహించిన ఫిట్‌నెస్ అసెస్‌మెంట్‌లో వీరిద్దరూ సక్సెస్‌ఫుల్‌గా పాస్ అయినట్లు ఏఎన్ఐ వర్గాలు తెలిపాయి. ఐపిఎల్ 2026 సీజన్ లో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నప్పుడు రోహిత్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో, హార్దిక్ బ్యాక్ స్పాజమ్స్ సమస్యతో ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు ఫిట్‌నెస్ క్లియరెన్స్ రావడంతో త్వరలోనే వీరు నేషనల్ స్క్వాడ్‌తో కలవనున్నారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హ్యామ్‌స్ట్రింగ్ ఇంజూరీ కారణంగా ఈ వన్డే సిరీస్ నుంచి కంప్లీట్‌గా రూల్ అవుట్ అయ్యాడు. ఐపిఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్ డిఫెండ్ చేసుకున్న టైంలో కోహ్లీకి ఈ గాయమైంది. కోహ్లీ రికవరీ టైమ్‌లైన్‌పై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అప్‌డేట్ ఇచ్చాడు. గాయం జరిగి ఇంకా వారం కూడా కాలేదని, ఫిజియోలు పరిశీలిస్తున్నారని చెప్పాడు. ఇంగ్లాండ్ వన్డే సిరీస్ నాటికి కోహ్లీ ఫిట్ అయ్యే ఛాన్స్ ఉన్నప్పటికీ, అది కచ్చితమైన సమాధానం కాదని అగార్కర్ స్పష్టం చేశాడు. కోహ్లీ ప్లేస్‌లో యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను వన్డే స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. ఇండియా, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జూన్ 13 నుంచి వన్డే సిరీస్ స్టార్ట్ కానుంది. మొదటి వన్డే జూన్ 13న ధర్మశాలలో జరుగుతుంది. రెండో వన్డే జూన్ 17న లక్నోలో, చివరి వన్డే మ్యాచ్ జూన్ 20న చెన్నైలో నిర్వహించనున్నారు. శుభ్‌మన్ గిల్ ఈ సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, శ్రేయాస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చూసుకోనున్నాడు. కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్ వికెట్ కీపర్లుగా ఉన్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే ఈ వన్డే స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నారు.

## 9 ఏళ్ల తర్వాత లంక గడ్డపై అడుగుపెట్టనున్న టీమిండియా..

భారత క్రికెట్ అభిమానులకు ఒక అదిరిపోయే గుడ్ న్యూస్ అందింది. టీమిండియా సుదీర్ఘ విరామం తర్వాత పొరుగు దేశమైన శ్రీలంకలో టెస్ట్ సిరీస్ ఆడేందుకు సిద్ధమవుతోంది. దాదాపు 9 సంవత్సరాల తర్వాత భారత జట్టు లంక గడ్డపై వైట్ జెర్సీతో బరిలోకి దిగబోతుండటం విశేషం. చివరిసారిగా 2017లో విరాట్ కోహ్లీ సారథ్యంలో భారత జట్టు శ్రీలంకలో టెస్ట్ సిరీస్ ఆడింది. అప్పట్లో లంకను వారి సొంత గడ్డపైనే క్లీన్ స్వీప్ చేసి కోహ్లీ సేన చరిత్ర సృష్టించింది. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత టీమిండియా అక్కడ అడుగుపెడుతుండటంతో ఈ టూర్ ఫుల్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.ప్రముఖ క్రీడా వెబ్‌సైట్ క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. భారత్, శ్రీలంక మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆగస్టు 15న ఘనంగా ప్రారంభం కానుంది. సరిగ్గా భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజున గాల్ అంతర్జాతీయ స్టేడియం వేదికగా మొదటి టెస్ట్ మ్యాచ్ మొదలవుతుంది. ఈ మ్యాచ్ ఆగస్టు 15 నుంచి 19 వరకు జరుగుతుంది. ఆ తర్వాత కొద్దిరోజుల గ్యాప్‌తో ఆగస్టు 23 నుంచి రెండో టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే, ఈ రెండో మ్యాచ్ జరగబోయే వేదికపై లంక బోర్డు ఇంకా అధికారిక ప్రకటన చేయనప్పటికీ, సెంట్రల్ కొలంబోలోని ప్రసిద్ధ సింహలీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో నిర్వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.శ్రీలంకతో జరగబోయే ఈ రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కేవలం ద్వైపాక్షిక సిరీస్ మాత్రమే కాదు.





## కమీషన్ దొబ్బుతూనే విమర్శలా? సునీల్ గవాస్కర్ ఆగ్రహం


ఐపీఎల్ టోర్నీపై విమర్శలు గుప్పిస్తున్న విదేశీ మాజీ క్రికెటర్లు, క్రికెట్ బోర్డులపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీసీఐ నుంచి 10 శాతం కమీషన్ దొబ్బుతూనే టోర్నీపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం తమ ప్రయోజనాల కోసం భారత క్రికెట్‌ను తక్కువ చేసి మాట్లాడటం సరికాదని ఆయన హితవు పలికారు. ఐపీఎల్ 2026 సీజన్‌లో పూర్తి స్థాయిలో ఆడిన ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్.. న్యూజిలాండ్‌తో తొలి టెస్ట్‌కు దూరంగా ఉన్నాడు. అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ కంటే ఐపీఎల్ వంటి లీగ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ పలువురు మాజీ క్రికెటర్లు ఆర్చర్‌పై విమర్శలు గుప్పించారు. ఐపీఎల్ టోర్నీని తప్పుబట్టారు.ఫ్రాంచైజీ లీగ్స్‌తో అంతర్జాతీయ క్రికెట్‌కు ముప్పు పొంచి ఉందని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ అన్నాడు. 'టీ20 లీగ్‌లు ఆటగాళ్లకు మంచివే. కానీ అంతర్జాతీయ టెస్టు క్రికెట్ కంటే వీటికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం భవిష్యత్తులో పెద్ద సమస్యగా మారుతుంది'అని పేర్కొన్నాడు. న్యూజిలాండ్ మాజీ ప్లేయర్ సైమన్ డౌల్ సైతం ఆర్చర్ తీరును తప్పుబట్టాడు. డబ్బుల కోసం దేశం తరపున జరిగే మ్యాచ్‌కు అందుబాటులో లేకపోవడం సరికాదని విమర్శించాడు. గతంలో ట్రెంట్ బౌల్ట్ వంటి ఆటగాళ్లు ఐపీఎల్ సమయాల్లోనూ టెస్ట్‌ల కోసం సిద్ధమయ్యేవారని గుర్తు చేశాడు. ఈ మాజీ ఆటగాళ్ల విమర్శలను సునీల్ గవాస్కర్ ఖండించారు. ఐపీఎల్, భారత క్రికెట్‌ను విమర్శించడం కొందరు విదేశీ ఆటగాళ్లకు అలవాటుగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ఐపీఎల్‌లో ఆడే విదేశీ ఆటగాళ్లకు ఇచ్చే వేతనంలో 10 శాతం వాటాను బీసీసీఐ నేరుగా ఆయా దేశాల క్రికెట్ బోర్డులకు చెల్లిస్తోందని ఆయన గుర్తు చేశారు.ఇంగ్లండ్, ఆస్ట్రేలియా లీగ్‌లు ఇలాంటి పద్ధతిని పాటించడం లేదని ఆయన ఎత్తిచూపారు.






## ఒలింపిక్స్‌లో కోహ్లీని ఆడించాలి.. టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్

**లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ 2028లో విరాట్ కోహ్లీని ఆడించాలని టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్ సూచించాడు. విరాట్ కోహ్లీ క్లాస్ బ్యాటింగ్‌కు టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసం తోడైతే టీమిండియాకు తిరుగుండదని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు.128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒలింపిక్స్‌లోకి క్రికెట్ రీఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒలింపిక్ స్వర్ణమే లక్ష్యంగా టీమిండియా సిద్ధమవుతోంది. విశ్వక్రీడల్లో బరిలోకి దిగే భారత క్రికెట్ టీమ్ కూర్పుపై చర్చ మొదలైంది.తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడిన శ్రీశాంత్.. ఒలింపిక్స్ ఆడేలా విరాట్ కోహ్లీని ఒప్పించాలని సెలెక్టర్లకు సూచించాడు. 'మనం ఒలింపిక్ స్వర్ణం గురించి మాట్లాడుకుంటున్నాం. అలాంటి మెగా టోర్నీలో విరాట్ కోహ్లీ తప్పకుండా ఆడాలని నేను అభ్యర్థిస్తున్నాను. అతని అపార అనుభవం, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ లాంటి కుర్రాడి దూకుడు కలిస్తే ఆ జట్టు అద్భుతంగా ఉంటుంది. సీనియర్, జూనియర్ ఆటగాళ్ల కలయికతో జట్టును బలోపేతం చేయవచ్చు.విరాట్ కోహ్లీకి టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించినా.. ఒలింపిక్స్ ఆడేలా అతన్ని సెలెక్టర్లు ఒప్పించాలి. విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్‌ను పరిగణనలోకి తీసుకోవాలి. ఇది వివాదాస్పదం కావొచ్చు.. కానీ దయచేసి విరాట్‌ను ఒలింపిక్స్ జట్టులోకి తీసుకోండి అని సెలక్టర్లను కోరుతున్నాను'అని శ్రీశాంత్ చెప్పుకొచ్చాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం అంతర్జాతీయ టీ20లకు విరాట్ కోహ్లీ వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన వైభశ్ సూర్యవంశీ.. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 776 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచి ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా వైభవ్ సత్తా చాటితే ఒలింపిక్స్ జట్టులో ఉంటాడు. 1900 సంవత్సరం తర్వాత మళ్లీ ఇప్పుడే ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను భాగం చేశారు. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో పురుషుల, మహిళల విభాగాల్లో ఆరు జట్ల చొప్పున టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. క్రికెట్‌తో పాటు బేస్‌బాల్/సాఫ్ట్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్, స్క్వాష్‌లను కూడా చేర్చారు.**



# ప్రకృతి ప్రేమికుడు భారతీరాజా పల్లె అందాలకు చిత్రాల్లో పెద్దపీట

ప్రకృతిని ప్రేమించడం.. అనుభవించడం.. ఆస్వాదించడం.. ఆనందిం చడం అందరికీ తెలుసు. కాన ఈప్రకృతి రమణీయకతను సెల్యూలాయిడ్‌పై చూపి ప్రేక్షకులను రంజిపం చేయడం కొందరికే తెలుసు. అందులో ముందుంటారు దర్శకలు భారతీరాజా. ఆయన తీసిన చిత్రలే అందుకు నిదర్శనం. భారతీయ సినీ ప్రపంచంలో గ్రామీణ జీవితానికి కొత్త భాషను నేర్పిన దర్శకుడు ఆయన పల్లె అందం, అక్కడి మనుషుల స్వచ్ఛమైన ప్రేమ, వారి అనుబంధాలు – ఆనందాలు, బాధలు – భావోద్వేగాలను ఎంతో సహజంగా వెండితెరపై ఆవిష్కరించడంలో ఆయన తరవాతే ఎవరైనా. ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమా మట్టివాసనతో నిండిన ఓ జీవనరాగంలా అనిపిస్తుంది. ప్రేమను కవిత్వంగా, బంధాలను హృద్యంగా, ప్రకృతిని పాత్రగా మలిచిన ఆయన చిత్రాలు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. భావోద్వేగాలకు దృశ్యరూపమిచ్చిన ఓ గొప్ప కథకుడుగా ఆయన చిత్రసీమలో నిలిచి పోయారు. భారతీరాజా భౌతికంగా దూరమయినా, ఆయన తీసిన మణిపూసల్లాంటి చిత్రాలు నిరంతరం మన మనసులను తడుతూనే ఉంటాయి. కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కనగల్, పి.పుల్లయ్య వంటి దిగ్గజాల వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసి సినిమాలో మెళకువలు నేర్చుకున్నారు. అలా ఆయన పరిశ్రమలోకి అడుగుపెట్టారు.భారతీరాజా తన సినిమాల్లో ఎక్కువగా పల్లెటూరి కథలనే చూపించేవారు. మట్టివాసనను వెండితెర పైకి తెచ్చిన దర్శకుడిగా ఆయనకు పేరుంది. హీరోయిన్లను మేకప్ లేకుండా స్వచ్ఛంగా చూపించేవారు. దీని వెనుక కారణాన్ని ఆయన ఓ సందర్భంలో తనదైన చతురతను జోడించి చెప్పారు. 'ప్రకృతికాంత' అందానికి ముగ్ధుడినయ్యా. అందుకే కెమెరా పట్టుకుని ఆ అందాన్ని వెతుక్కుంటా అంటూ పల్లెలపై తన ప్రేమను వ్యక్తపర్చారు.

# కలెక్షన్లలో దూసుకెళుతున్న పెద్ది రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణను అందుకుంటున్న ఈ చిత్రం వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో క్రీడలు, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, పోరాట స్ఫూర్తి వంటి అంశాలను దర్శకుడు బుచ్చిబాబు సాన ఆకట్టుకునే విధంగా చూపించారు. ముఖ్యంగా రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులు, అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించగా, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ, రవికిషన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'పెద్ది' చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.218.50 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సినిమా పూర్తిస్థాయి విజయాన్ని నమోదు చేయాలంటే దాదాపు రూ.220 కోట్ల షేర్ వసూలు చేయాల్సి ఉంటుంది. అంటే గ్రాస్ పరంగా రూ.440 కోట్ల మార్క్‌ను అందుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు రూ.332 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన నేపథ్యంలో బ్రేక్ ఈవెన్ చేరుకోవడానికి మరో రూ.108 కోట్ల గ్రాస్ అవసరమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 'పెద్ది' ఇప్పటికే బ్రేక్ ఈవెన్ సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# దసరాకు షిఫ్ట్ అయిన టాక్సిక్ విడుదలచిత్ర వర్గాల్లో బలమైన టాక్

**కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' గురించి మరోసారి ఆసక్తికర వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించుకున్న యష్ నుంచి వస్తున్న తదుపరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంతో అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యష్ సరసన రుక్మిణి వసంత్, తారా సుతారియా నటిస్తుండగా, కీలక పాత్రల్లో హుమా ఖురేషి, కియారా అద్వానీ, నయనతార కనిపించనున్నారని సమాచారం. భారీ తారాగణం, హై బ్జడెట్ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమా మొదటి నుంచే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ చిత్రం ఇప్పటికే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, మేకర్స్ సరైన సమయాన్ని ఎంపిక చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరిస్థితులు, ఇతర పెద్ద సినిమాల విడుదలలు, పాన్ ఇండియా స్థాయిలో బిజినెస్ అవకాశాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని విడుదలను వాయిదా వేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సమాచారం ప్రకారం 'టాక్సిక్' సినిమా ఈ ఏడాది అక్టోబర్ నెలకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయట. ముఖ్యంగా అక్టోబర్ తొలి వారం లేదా మూడో వారంలో విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు కన్నడ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు చిత్ర బృందం నుంచి రిలీజ్ డేట్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందనేది తెలియాల్సి ఉంది.**






# ఆల్ఫా టీజర్ విడుదల భారీ యాక్షన్ సీన్లఓ కొత్తగా ఆలియా భట్

యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ సినిమా 'ఆల్ఫా' టీజర్ బుధవారం విడుదలైంది. శివ్ రావల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాలో అలియా భట్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపించింది. ఈ టీజర్‌లో అలియా భట్ ఒక ట్రైన్డ్ కిల్లర్‌గా శత్రువులపై విరుచుకుపడుతూ కనిపించగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఆమెకు తండ్రిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అలియా భట్ కేవలం ఒక సాధారణ అమ్మాయిలా కాకుండా, చిన్నప్పటి నుంచే పోరాటాల మధ్య పెరిగిన ఒక ప్రమాదకరమైన హంతకురాలిగా కనిపించబోతుంది. భారీ యాక్షన్ సీన్లు, గన్‌÷ట్లు, ÷టింగ్‌లతో ఆమె అదరగొట్టింది. ఈ టీజర్ సినిమాలోని యాక్షన్‌ను చూపించడమే కాకుండా, అలియా భట్, బాబీ డియోల్ పాత్రల మధ్య ఉండే బలమైన బంధాన్ని కూడా చూపిస్తోంది.మరోవైపు




ఈ సినిమాలో మరో హీరోయిన్ శర్వరి కూడా నటిస్తోంది. రాబోయే రోజుల్లో ఆమె పాత్రకు సంబంధించిన వివరాలను చిత్ర బృందం ప్రకటించనుంది. బాలీవుడ్‌లో ఇద్దరు హీరోయిన్లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న అరుదైన భారీ యాక్షన్ సినిమా ఇది. యాక్షన్, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ కలబోతగా వస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ మూవీ 2026, జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# తండ్రికి తగ్గ తనయుడిగా బాలకృష్ణ

## బాలకృష్ణ జన్మదినోత్సవం అభినందనలు తెలిపిన ప్రముఖులు

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటసింహం నందమూరి బాలకృష్ణ నటప్రస్థానం ఒక అద్భుతం. ఆయన జన్మదినం సందర్భంగా చిత్ర ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఐదు దశాబ్దాలకు పైగా సాగుతున్న బాలయ్య కెరీర్‌లో ఎన్నెన్నో అపూర్వ విజయాలు, మరెవరికీ సాధ్యంకాని రికార్డులు. వసూళ్ల పరంగానే కాదు, థియేటర్లలో అత్యధిక రోజులు ప్రదర్శించబడిన సినిమా కూడా బాలయ్య పేరుతోనే ఉంది. బాలకృష్ణ పని అయిపోయింది అని విమర్శకులు భావించిన ప్రతిసారీ మాస్ కంబ్యాక్ ఇవ్వడమే కాదు బాక్స్ ఆఫీస్ వద్ద సరికొత్త రికార్డులతో విమర్శకుల నోళ్లు మూయించాడు. మహానటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఐదవ కుమారుడిగా 1960 జూన్ 10న బాలకృష్ణ జన్మించారు. తండ్రి నేర్పిన అపారమైన వృత్తి నిబద్ధత, క్రమశిక్షణ, తల్లి బసవరామతారకం అందించిన ప్రేమానురాగాలు బాలయ్యను ఒక విలక్షణమైన వ్యక్తిగా తీర్చిదిద్దాయి. ఓవైపు బడిలో పాఠాలు చదువుకుంటూనే 1974లో ఎన్టీఆర్ నటించిన తాతమ్మకల సినిమా ద్వారా వెండితెరకు పరిచయం అయ్యాడు బాలయ్య. అన్నదమ్ముల అనుబంధం, వేములవాడ భీమకవి, దానవీరశూరకర్ణ, శ్రీమద్విరాటపర్వము, శ్రీతిరుపతి వేంకటేశ్వర కళ్యాణం, రౌడీరాముడు–కొంటె కృష్ణుడు, అనురాగదేవత, సింహం నవ్వింది, శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర' వంటి చిత్రాలలో తండ్రి ఎన్టీఆర్ తో కలిసి నటించి మెప్పించాడు బాలయ్య. 1984లో సాహసమే జీవితం సినిమాతో సోలో హీరోగా మారారు. కానీ ఆ సినిమా ఆశించినంతగా ఆడలేదు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com